సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
గ్రేటర్ హైదరాబాద్
శుక్రవారం 5 జూలై 2024 పేజీలు 11


## అధికారులు క్షేత్రస్థాయిలో

# పర్యటించాలి

### అధికారులను ఆదేశించిన కమిషనర్ ఆమ్రపాలి కాట



హైదరాబాద్, మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి):జోనల్ కమిషనర్లు, డిప్యూటీ కమిషనర్లు ప్రతి రోజు క్షేత్ర స్థాయిలో పర్యటించాలని జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలి కాట జోనల్ సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం సాయంత్రం తన ఛాంబర్ లో జోనల్ కమిషనర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... జోనల్ కమిషనర్ లతో పాటు డిప్యూటీ కమిషనర్లు కూడా తమ తమ ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి నివేదికతో పాటు సంబంధిత ఫోటోలు కూడా పంపించాలని ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో

మిగతా 2లో

# సమస్యల పరిష్కారానికి కృషి

### జిహెచ్ఎంసి అధికారులతో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు
### డివిజన్ అభివృద్ధికై శాయశక్తులా శ్రమిస్తా : సబిహా గౌసుద్దీన్



అల్లాపూర్, మేజర్ న్యూస్ : కూకట్పల్లి నియోజకవర్గం అల్లాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీ వివేకానంద నగర్ వార్డు కార్యాలయంలో ఎమ్మెల్యే మా ధవరం కృష్ణారావు లికార్పొరేటర్ సబీహా గౌసుద్దిన్, మేడ్చల్ జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ గౌసుద్దీన్ గురువారం అన్ని విభాగాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే అన్ని బస్తి మరియు కాలనీలా సంక్షేమ సంఘం సభ్యులతో అర్జీలు స్వీకరించారు.

మిగతా 2లో

## ప్రజల భాగస్వామ్యంతో

# స్వచ్ఛత సాధ్యం

- జిహెచ్ఎంసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి
- చెత్త రహిత స్వచ్ఛ నగరంగా రూపొందించుకోవాలి
- ఇంట్లో చెత్త స్వచ్ఛ ఆటోల్లోకి వెళ్ళాలి
- పారిశుద్ధ్య నిర్వహణకు నూతన టెక్నాలజీని వినియోగించుకోవాలి



హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి) : నగరాన్నిచెత్త రహిత,స్వచ్ఛ నగరంగా రూపొందించుకోవడంలో ప్రజలను భాగస్వాములను చేయాలని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అన్నారు.

మిగతా 2లో

## అధికారులతో ఎమ్మెల్యే

# సమీక్ష సమావేశం



కాప్రా, మేజర్ న్యూస్.. అధికారులు చిత్త శుద్ధితో పనిచేసి ఉప్పల్ నియోజకవర్గాన్ని రాష్ట్రం లోనే నంబర్ వన్ గా తీర్చిదిద్దాలని, ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృాఎషి చేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.గురువారం కాప్రా మున్సిపల్ కార్యాలయం లో కాప్రా సర్కిల్ ఉప కమిషనర్ ముకుంద రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన అన్ని విభాగాల సమీక్ష సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు అందరూ తమ డివిజన్ల లో పర్యటించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ రావు నగర్ డివిజన్ కార్పొరేటర్ శిరీష సోమ శేఖర్ రెడ్డి ,మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ కార్పొరేటర్ ప్రభుదాస్ ,మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్ ,మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు ,శ్రీనివాస్ రెడ్డి పాటు వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## సాయుధ పోరాటానికి స్ఫూర్తి

# దొడ్డి కొమురయ్య

### చిత్రపటానికి నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః భూమికోసం,భుక్తి,కోసం,వెట్టి చాకిరీ విముక్తికోసం అహర్నిశలు పోరాడి నేలకొరిగిన తోలి పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య అని, ఆయన చేసిన త్యాగాలు నేటికి రాష్ట్ర ప్రజలు మర్చిపోరని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శ్లాఘించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్లో వీడియా కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన దొడ్డి కొమురయ్య 78వ వర్ధంతి వేడుకల్లో ఆయన పాల్గొని దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య తెలంగాణ ఉధ్యమానికి ఎంతో స్ఫూర్తిగా నిలిచిన గొప్ప ధైర్యశాలి అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ కదిరివన్,జిల్లా రెవెన్యూ అధికారి వెంకటాచారి,జిల్లా బి.సి. అభివృద్ధి అధికారి జి. ఆశన్న,డి.డి. ఏస్సీ వెల్ఫేర్ అధికారి యాదయ్య,డి.పి.ఆర్.ఓ. అబ్దుల్ కలీం,సి.పి.ఓ. డా. సురేందర్,బి.సి. వెల్ఫేర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దేశంలోనే అతిపెద్ద యూరాలజీ సదస్సు నిర్వహిస్తున్న ఏఐఎన్యూ,

**• యూరాలజీ శస్త్రచికిత్సల్లో అత్యాధునిక పద్ధతులపై దృష్టి • మూత్రనాళ పునర్నిర్మాణాలపై 24 లైవ్ సర్జరీలు**




హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి: యూరాలజీ, నెఫ్రాలజీ సేవలకు దేశంలోనే పేరెన్నికగన్న ఏషియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ అండ్ యూరాలజీ (ఏఐఎన్యూ)ఆధ్వర్యంలో ప్రతిష్ఠాత్మక యూరాలజీ సదస్సు రెండో ఎడిషన్ నగరంలో నిర్వహిస్తున్నారు. యూరేత్రా ఏఐఎన్యూ పేరుతో నిర్వహిస్తున్న ఈ సదస్సు దేశంలో యూరాలజీ రంగంలో ఒక ప్రధాన మైలురాయి. ఈ నెల 6,7 తేదీలలో జేఆర్సీ కన్వెన్షన్ అండ్ ట్రేడ్ ఫెయిర్స్ ప్రాంగణంలో నిర్వహిస్తున్న ఈ సదస్సుకు యూకే, మెక్సికో, గల్ఫ్ దేశాలు, ఆఫ్రికా,నేపాల్,బంగ్లాదేశ్, ఆగ్నేయాసియా దేశాలతో సహా.. దేశంలోని అన్ని రాష్ట్రాల నుంచి 800 మందికి పైగా యూరాలజిస్టులు హాజరవుతున్నారు. మల్లిక్ రాజు పూర్ణ యూరోకేర్ ఫౌండేషన్ ఈ కార్యక్రమానికి సహ నిర్వాహకులుగా ఉన్నారు. యూరాలజిస్టులకు దేశంలోనే అతిపెద్ద సదస్సు అయిన ఇక్కడ.. 24 లైవ్ సర్జరీలు ప్రదర్శిస్తారు. మూత్రనాళ పునర్నిర్మాణాలలో కొత్త టెక్నిక్లు ఇక్కడ నేర్పిస్తారు. ఈ శస్త్రచికిత్సల్లో సంక్లిష్ట అంశాలు, మూత్రనాళం సన్నబడినప్పుడు పిల్లలు, పురుషులు, మహిళల్లో ఎలా చేయాలనేవాటిని చూపిస్తారు. జన్యుపరమైన ఇంజినీరింగ్ చేసిన సామాగ్రి, రీజనరేటివ్ మెడిసిన్లో సెల్ థెరపీ లాంటి అత్యాధునిక పద్ధతుల గురించి కూడా చర్చిస్తారు. పుణెకు చెందిన డాక్టర్ సంజయ్ కులకర్ణి, కోయంబత్తూరుకు చెందిన డాక్టర్ గణేశ్ గోపాలకృష్ణన్ లాంటి యూరాలజీ దిగ్గజాలతో పాటు ఐఎస్బీ హైదరాబాద్ మాజీ డీన్ అజిత్ రంగ్నేకర్ ఈ సదస్సులో కీలకప్రసంగాలు చేస్తారు. ఈ సందర్భంగా ఏఐఎన్యూకు చెందిన సీనియర్ కన్సల్టెంట్ యూరాలజిస్టు, ఆండ్రాలజిస్టు డాక్టర్ భవతేజ్ ఎన్గంటి మాట్లాడుతూ, మూత్రనాళ పునర్నిర్మాణ శస్త్రచికిత్సలు చాలా సంక్లిష్టం. వీటిలో వైఫల్యాలు కూడా ఎక్కువే. అందువల్ల బాగా శిక్షణ పొందిన,నైపుణ్యం ఉన్న యూరాలజిస్టుల అవసరం బాగా ఎక్కువ. యూరాలజిస్టులు అందరికీ విజ్ఞానం పంచడం, తద్వారా రోగులకు మెరుగైన సేవలు అందించడం మా సదస్సు ప్రధాన లక్ష్యం అని వివరించారు. 4కె ప్రొజెక్షన్ టెక్నాలజీ ద్వారా అత్యాధునిక ప్రత్యక్ష ప్రసారం కూడా ఇక్కడ ఉంటుంది. మూత్రనాళ శస్త్రచికిత్సలు ఎలా చేస్తున్నారన్న విషయం ఈ ప్రసారం ద్వారా స్పష్టంగా, వివరంగా కనిపిస్తుంది.

# అన్విత గ్రూప్ రూ.2,000 కోట్ల భారీ గృహ సముదాయ ప్రాజెక్టు

- హైదరాబాద్ సమీపంలోని కొల్లూరు వద్ద ఇవానా ప్రాజెక్టు
- **12.9 ఎకరాల విస్తీర్ణంలో రెండు దశల్లో 1,850 యూనిట్ల నిర్మాణం**
- **15 అంతస్తుల్లో 2 టవర్లు,36 అంతస్తుల్లో 4 టవర్ల ఏర్పాటు**
- **మీడియాతో అన్విత గ్రూప్ సీఎండీ అచ్యుతరావు బొప్పన**



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: రియల్టీ రంగంలో ఉన్న అన్విత గ్రూప్ రూ.2,000 కోట్ల విలువైన భారీ ప్రాజెక్టు చేపట్టింది. ఇవానా పేరుతో హైదరాబాద్ సమీపంలోని కొల్లూరు వద్ద భారీ గృహ నిర్మాణ ప్రాజెక్టును నిర్మిస్తోంది. 12.9 ఎకరాల్లో రెండు దశల్లో 1,850 ఫ్లాట్లను ఏర్పాటు చేస్తోంది. మొదటి దశలో భాగంగా 3.5 ఎకరాల విస్తీర్ణంలో 15 అంతస్తుల్లో 2 టవర్లలో 450 ఫ్లాట్ల నిర్మాణం పూర్తి కావస్తోంది. వీటిని 2024 డిసెంబర్ లోగా కొనుగోలుదార్లకు అప్పగిస్తారు. ఇక రెండవ దశలో 9.25 ఎకరాల్లో 36 అంతస్తుల్లో 4 టవర్లను నిర్మించనుంది. ఇందులో భాగంగా1,400 ఫ్లాట్లను 2027లో కస్టమర్లకు అందజేస్తామని అన్విత గ్రూప్ సీఎండీ అచ్యుతరావు బొప్పన గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలిపారు. ప్రారంభ ఆఫర్ కింద చదరవు అడుగు రూ.6,500లకు విక్రయిస్తున్నట్టు వెల్లడించారు. నిర్మాణ వ్యయం తొలి దశ ప్రాజెక్టుకు రూ.380 కోట్లు, రెండవ దశకు రూ.1,600 కోట్లకుపైగా అవుతుందని అంచనాగా తెలిపారు. 1 నుంచి 34వ అంతస్తు వరకు 1,360-2,580 చదరవు అడుగుల విస్తీర్ణంలో 2-3 పడక గదులను నిర్మిస్తారు. 35-36 అంతస్తుల్లో స్కై విల్లాలు 4 బెడ్రూంలతో 2,900-5,070 చదరవు అడుగుల విస్తీర్ణంలో విలాసవంతంగా రానున్నాయి. కారు పార్కింగ్ స్థలం సైతం మొదట్లోనే రిజిస్ట్రేషన్సహా అప్పగిస్తారు. ఇవానా మొదటి దశలో 8 లక్షలు, రెండవ దశలో 28 లక్షల చదరవు అడుగుల విస్తీర్ణంలో నిర్మాణాలు ఉంటాయని కంపెనీ డైరెక్టర్ అనూప్ బొప్పన అన్నారు.అన్ని ఆదాయ వర్గాల కు అనువుగా..ఇవానా గృహ సముదాయాన్ని అన్ని ఆదాయ వర్గాలకు అనువుగా నిర్మిస్తున్నట్టు అచ్యుతరావు తెలిపారు. తాను సైతం మధ్యతరగతి నుంచి వచ్చానని చెప్పారు. ఒక లక్ష చదరవు అడుగుల విస్తీర్ణంలో రెండు క్లబ్ హౌస్లు నిర్మిస్తున్నామని.. ఇవి కాక టవర్లపైన ఒక లక్ష చదరవు అడుగుల్లో గార్డెన్, స్విమ్మింగ్ పూల్తోపాటు 3 బేస్మెంట్ పార్కింగ్ల తరువాత ఒక ఫ్లోర్ మొత్తాన్ని చిన్నారులు,పెద్దల వ్యాహ్యాళికి అనువుగా కేటాయించామని చెప్పారు. వాకింగ్, సైక్లింగ్ ట్రాక్స్ ఉంటాయి అని వివరించారు.

# ప్రజల భాగస్వామ్యంతో స్వచ్ఛత సాధ్యం

**మొదటి పేజి తరువాయి :**జి హెచ్ ఎం సి ప్రధాన కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో గురువారం మేయర్ అధ్యక్షతన శానిటేషన్ పై అడ్ హాక్ కమిటీ సమావేశం జరిగింది.నగరంలో చెత్త సమస్య పరిష్కారం పై చేపట్టాల్సిన చర్యలపై కమిటీ సభ్యులతో చర్చించారు.ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ... ప్రతి కార్పో రేటర్ తమ పరిధిలో ప్రజల్లో మార్పు తేవాలని,ప్రజల మైండ్ సెట్ మారేలా అవగాహన కల్పించాలన్నారు. చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా స్వచ్ఛ ఆటోల్లో వేసేలా చూడాలన్నారు. ప్రస్తుతం వున్న ఆటోలకు అదనంగా ఇంకా ఎన్ని ఆటోల ఆవశ్యకత ఉందని అన్నారు. జి విపి పాయింట్స్ సస్టైనెబుల్ గా ఉండేలా చూడాలని కోరారు. రాంకీ ఏజెన్సీ వాహనాలు రెగ్యులర్గా చెత్త ఎత్తి వేసేలా సరైన పర్యవేక్షణ ఉండాలని,ఆ దిశగా ప్రత్యేక దృష్టి సారించాలని సంబంధిత అధికారికి సూచించారు. శానిటేషన్ ను గాడిలో పెట్టేలా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.సి అండ్ డి వేస్టేజి కి సంబంధించి ప్రజలకు అవగాహన కలిగేలా సంబంధిత ఏజెన్సీ వారి వివరాలు,ఫోన్ నంబర్ల తో అన్ని ఏరియాల లో ఫ్లెక్సీలు,బ్యానర్లు ఏర్పాటు చేయాలని సూచించారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు ఆయా సమస్యలపై చర్చించి పలు సలహాలు,సూచనలు చేశారు. చెత్త ప్రైమరీ కలెక్షన్, ఏరియా వారిగా రాంకీ వాహనాల వివరాలు ఇవ్వడంతో పాటు ,ప్రతి రోజు వాహన డ్రైవర్ సిగ్నేచర్ తీసుకోవాలని, జి వి పి లోకాలిటీలలో సరిగ్గా చెత్త ఎత్తుతున్నది లేనిది పర్యవేక్షించాలని,స్వచ్ఛ ఆటోలు రెగ్యులర్గా ప్రతి రోజు ఇంటింటి నుండి తడి,పొడి చెత్త సేకరించేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని,సి అండ్ డి వేస్టేజ్ ఏజెన్సీ వారి వివరాలు టౌన్ ప్లానింగ్ వారి వద్ద ఉండాలని, ఏ జెన్సీల పనితీరు మేరకే కొనసాగించేలా చర్యలు తీసుకోవడానికి అడ్ హాక్ కమిటీ నిర్ణయం తీసుకుంది.ఈ సమావేశంలో కార్పోరేటర్లు డా.సురేఖ ,సయ్యద్ సోహెల్ ఖాద్రి, డా.ఆయేషా హుమేరా,మధుసూదన్, శ్రవణ్,మినాజ్, శానిటేషన్ అడిషనల్ కమిషనర్ రవికిరణ్,ఎస్టేట్స్ అధికారి అరుణ్ కుమార్,సి అండ్ డి వెస్ట్ మేనేజ్ మెంట్ ఏజెన్సీ ప్రతినిధి రఘు,రాంకీ ఏజెన్సీ ప్రతినిధులు ఈశ్వర్ ,సత్య,తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ చివరగా మాట్లాడుతూ సభ్యులు సూచించిన అంశాలను పరిగణలోనికి తీసుకొని పూర్తి నివేదికను తయారు చేయాలని శానిటేషన్ అడిషనల్ కమిషనర్ ను ఆదేశించారు.

## టీ-మాక్స్ హౌజింగ్ సోసైటీ కోశాధికారి రంజనా శ్రీవాత్సవ్ మృతిపట్ల టి.ఎన్.జి.ఓ.పూర్వ సంఘం నేతల సంతాపం



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ కేంద్ర సంఘం పూర్వ మహిళా విభాగం చైర్పర్సన్,టీ-మాక్స్ హౌజింగ్ సోసైటీ కోశాధికారి రంజనా శ్రీవాత్సవ్ మృతిపట్ల టి.ఎన్.జి.ఓ.కేంద్ర సంఘం పూర్వ అధ్యక్షులు సుధాకర్,స్వామిగౌడ్,దేవి ప్రసాద్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.ముజీబ్హుస్సేని,సహాధ్యక్షులు కస్తూరి వేంకటేశ్వర్లు, ప్రచార కార్యదర్శి శైలజా,హైదరాబాద్ జిల్లా కోశాధికారి జక్కుల బాల్రాజ్,టి.జి.ఓ.రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాస్,హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎం.బి. కృష్ణా యాదవ్,హైదరాబాద్ సిటీ అధ్యక్ష,కార్యదర్శులు కె. శ్రీకాంత్, హరికృష్ణ పంతులు తదితరులు తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తంచేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో రంజనా గారి త్యాగాలను,వారు అందించిన సేవలను గుర్తు చేసుకుని కన్నీటి పర్యంతం అయ్యారు. రంజనా మృతి తెలంగాణ ఉద్యోగులకు తీరని లోటుకు గురిచేసిందని, ఆమె ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు వారు చెప్పారు.

# సమస్యల పరిష్కారానికి కృషి

**మొదటి పేజి తరువాయి :**ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న పనులు సత్వరమే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని. అలాగే వర్షాకాలం విష జ్వరాలు ప్రబలకుండా శానిటేషన్ విషయంలో మరియు పరిశుభ్రత విషయంలో ఎప్పటికప్పుడు స్వచ్ఛత పాటించేలా చర్యలు చేపట్టాలని. పెండింగ్లో ఉన్న రోడ్లు, డ్రైనేజ్ పనులు వెంటనే పూర్తి చేయాలని. వీధిలైట్లు సంబంధించి సత్వరమే చర్యలు తీసుకుని పరిష్కరించాలని సూచించారు. వర్షాకాల దృశ్య వాటర్ పైప్ లైన్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని సున్నం చెరువు, కాముని, చెరువు మైసమ్మ చెరువులలో గుర్రపు డెక్క పేరుకుపోయిందని స్థానికుల ఫిర్యాదు మేరకు సంబంధిత అధికారులకు తెలియజేసి, అలాగే డివిజన్లో నెలకొన్న పలు సమస్యలను సంబంధిత అధికారులతో సమావేశమై సమస్యలు పరిష్కరించే దిశగా కృషి చేస్తానని, గతంలో 10 సంవత్సరాల పాటు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు , తాను చేసిన అభివృద్ధి మీ కళ్ళముందే ఉందని, ఇకముందు కూడా ఎమ్మెల్యే తాను కలిసి శాయశక్తులు డివిజన్ అభివృద్ధికై శ్రమిస్తానని ఈ సందర్భంగా కార్పొరేటర్ తెలి యజేశారు. ఈ కార్యక్రమంలో అన్ని విభాగాల అధికారులు, డివిజన్ అధ్యక్షులు లింగాల ఐలయ్య, కోఆర్డినేటర్ వీరారెడ్డి, నాగుల సత్యం, ప్రధాన కార్యదర్శి పిల్లి తిరుపతి, మహిళా అధ్యక్షురాలు పార్వతమ్మ , ముత్యాల దుర్గ, అన్ని బస్తి మరియు కాలనీల సంక్షేమ సంఘ సభ్యులు, వార్డు సభ్యులు, అనుబంధ కమిటీ సభ్యులు, ఏరియా సభా సభ్యులు, సీనియర్ నాయకులు, నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి

**మొదటి పేజి తరువాయి :**

ఒక్కొక్క అంశం పై ప్రజలకు వివరించడమే కాకుండా మీడియా లో కూడా అట్టి విషయం వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. డెంగ్యూ నివారణకు ప్రత్యేక దృష్టి సారించాలని అవసరమనుకుంటే అందుకు ఐఈసి కార్యక్రమాలు ముమ్మరంగా చేపట్టాలని ఆదేశించారు. సంబంధిత ఎంటమాలజి సిబ్బంది ఇంటింటికీ వెళ్లి దోమల నివారణ పై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. అంతేకాకుండా ప్రతి శుక్రవారం డ్రై డే గా ఆదివారం ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి నెల కేటాయించిన టాక్స్ వసూళ్లు చేయాలని, టాక్స్ వసూలు చేసిన శాతం ప్రకారం నిధులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. శానిటేషన్, సి అండ్ డి పై కూడా అధికారులు దృష్టి సారించాలని కమిషనర్ ఆదేశించారు.ఈ సమావేశంలో జోనల్ కమిషనర్లు అనురాగ్ జయంతి, రవి కుమార్, ఉపేందర్ రెడ్డి, పంకజ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## చిరు వ్యాపారులకు అండగా ఉంటా : కొలన్ హనుమంత్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : చిరువ్యాపారులకు అండగా ఉంటానని, చిరు వ్యాపారుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హనుమంత్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం ప్రగతి నగర్ కు చెందిన చిరు వ్యాపారుల దుకాణాలను ఎత్తివేయగా వారు కుత్బుల్లాపూర్ ఇంచార్జ్ కొలన్ హనుమంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వారి సమస్యలు వివరించడం జరిగింది. దీనికి కొలన్ హనుమంత రెడ్డి వెంటనే సానుకూలంగా స్పందించి పై అధికారులకు ఫోన్ చేసి వారి సమస్యలకు దారి చూపడం జరిగింది. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## హరిప్రియ,షణ్ముఖప్రియ కచేరి

హరిప్రియ,షణ్ముఖ ప్రియ(ప్రముఖ సంగీత విద్వాంసులు) ఆధ్వర్యంలో కచేరి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు ఈ విద్వాంసులను అభినందించారు. డా.కేవీ రామచంద్రరావు,కోలేటి దామోదర్,బండారుసుబ్బారావు అతిథులుగా పాల్గొన్నారు. **-ముషీరాబాద్/రవీంద్రభారతి, మేజర్న్యూస్**

# తెలంగాణ రైతాంగం సాయుధ పోరాటంలో తొలి అమరుడు దొడ్డి కొమరయ్య

**సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : నాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం స్ఫూర్తే, నేటి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమానికి నాంది పలికిందని తద్వారా తెలంగాణ ప్రజల స్వరాష్ట్ర స్వప్నం సహాకారమైందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో తొలి అమరుడు దొడ్డి కొమురయ్య పేరు తెలంగాణ చరిత్రలో సువర్ణ ఆక్షరాలతో లిఖించబండిందన్నారు. దొడ్డి కొమురయ్య 78వ వర్ధంతి బిసి హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో గురువారం సిపిఐ రాష్ట్ర కార్యాలయం మగ్దూంభవన్ రాజ్ గౌర్ హాల్ జరిగింది. ఈ సందర్భంగా నాయకులు దొడ్డి కొమురయ్య చిత్ర పటానికి పూలమాలాలు వేసి నివాళ్లు అర్పించారు. బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.కృష్ణమూర్తి అధ్యక్షతన జరిగిన వర్ధంతి సభలో కూనంనేని సాంబశివరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పల్లా వెంకట రెడ్డి, ఎన్.బాలమల్లేష్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఉజ్జని రత్నాకర్ తెలంగాణ రాష్ట్ర గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమావత్ అంజయ్య నాయక్, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సంఘం అధ్యక్షులు కె.కాంతయ్య, మహిళా సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి జె.లక్ష్మి, సిపిఐ మేడ్చల్ మల్కాజ్ జిల్లా కార్యదర్శి డి.జె.సాయిలు గౌడ్, సహాయ కార్యదర్శులు దామోదర్ ఉమా మహేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ.. సిపిఐ ప్రధాన ఎజెండా ప్రజా సమస్యలేనని, వాటి పరిష్కారానికి నాటి దొడ్డి కొమురయ్య లాంటి అనేక మంది అమరవీరులే స్ఫూర్తిగా మరింత సమరశీల పోరాటాలు నిర్వహిస్తామన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీతో పొత్తు ఉందని, అయితే ఇది రాజకీయ అవగాహన మాత్రమేనని, ప్రజా సమస్యలను పరిష్కరించకపోతే ప్రభుత్వంతో రాజీ పడే ప్రసక్తే ఉండదని ఆయన స్పష్టం చేశారు. పల్లా వెంకట రెడ్డి మాట్లాడుతూ... మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ అనాడు ఏ తెలంగాణ సాయుధ పోరాట యోధుల పేరు చెప్పుకుని ఉద్యమం సాగించారో అదే కెసిఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాత కడివెండిలో తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య పేరుతో స్మారక భవనం నిర్మించి ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరితే 10 ఏళ్ల కాలంలో కనీసం పట్టించుకోలేదన్నారు. సిపిఐ ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య పేరు మీద స్మారక భవనం నిర్మించడంతోపాటు ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేసి ప్రతి ఏటా ఆయన వర్ధంతి వేడుకలను ఎంతో ఘనంగా నిర్వహిస్తోందని చెప్పారు. నాడు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో 4500 మంది ప్రాణ బలిదానాలు జరగగా, 10 వేల గ్రామాలను విముక్తి చేసి 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచిన ఘన చరిత్ర కమ్యూనిస్టులదని, అయితే నేడు దానిని కొంత మంది వక్రీకరించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. బాలమల్లేష్ మాట్లాడుతూ.. స్వాతంత్ర్యం సిద్ధించి 78 ఏళ్లు పూర్తి అవుతున్నా నేటికి 80 శాతం మంది ఎస్సీ, బిసిలకు వాటి ఫలాలు అందుకోలేని పరిస్థితి ఉండడం దారుణమన్నారు. భూమి కోసం, భుక్తి, కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం సమసమాజం లక్ష్మే ధ్యేయంగా నాడు సాగించిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటల యోధుల ఆశయం నేరవేరాలంటే దేశవ్యాప్తంగా బిసి కుల గణన చేపట్టి, జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించడం ద్వారానే సాధ్యం అవుతుందన్నారు. అంజయ్య నాయక్ మాట్లాడుతూ నేటికీ 90 శాతం ప్రజలకు సరైన కూడు, గూడు, నాణ్యమైన విద్య, వైద్యానికి నోచుకోడంలేదని, వీరందరికీ న్యాయం జరగాలంటే నాటి తెలంగాణ సాయుధ పోరాట యోధుల స్ఫూర్తితోఅందరూ కలిసి కట్టుగా మరింత పెద్దఎత్తున ఉద్యమించాలని కోరారు. ఉమా మహేశ్వర్ వందన సమర్పణ చేయగా, కార్యక్రమంలో సిపిఐ నాయకులు జె.శంకర్, హరినాథ్, శంకర్ రచ్చ కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# పి.జె.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్కూల్ విద్యార్థులకు బ్యాగుల పంపిణీ



హైదరాబాద్, మేజర్ న్యూస్ : ఖైరతాబాద్ నియోజకవర్గంలోని ఖైరతాబాద్ డివిజన్ లో గల ప్రభుత్వ ప్రాక్టీసింగ్ హై స్కూల్ (వాసవి సేవా కేంద్రం)లో పి.జే. ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పీ.జె.ఆర్ ఫౌండేషన్ చైర్మన్, కంటెస్టెడ్ ఎమ్మెల్యే, కార్పొరేటర్ ఖైరతాబాద్ డివిజన్ పి విజయ రెడ్డి విద్యార్థులకు స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ పవన్, ఉపాధ్యాయులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వీరుల త్యాగాల స్ఫూర్తితో విద్యార్థులు ముందుకు సాగాలి

**దొడ్డి కొమురయ్య త్యాగం మరువలేనిది : ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డా. బి.బీమా**

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరవీరుడు దొడ్డి కొమురయ్య వర్ధంతి కార్యక్రమాన్ని శుక్రవారం నిజాం కళాశాలలో బీసీ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నిజాం కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి.బీమా దొడ్డి కొమరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ బి. బీమా మాట్లాడుతూ... తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ప్రాణత్యాగం చేసిన తొలి అమరవీరుడిగా దొడ్డి కొమురయ్య చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. నాటి భూస్వామ్య , దొరల పాలన ఆగడాలకు వ్యతిరేకంగా పోరాడి... భూమి, భుక్తి, బానిసత్వ విముక్తి కోసం దొడ్డి కొమరయ్య చేసిన త్యాగం సాయుధ పోరాటంలో ఎందరికో స్ఫూర్తినిచ్చిందని అన్నారు. తెలంగాణ వీరుల త్యాగాల స్ఫూర్తితో.. మెరుగైన తెలంగాణ సమాజం కోసం విద్యార్థులు ముందుకు సాగాలని ప్రిన్సిపాల్



ప్రొఫెసర్ బీ. బీమా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నిజాం కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి. ఉపేందర్ రెడ్డి, బీసీ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ సిహెచ్ .వెంకటేశ్వర్లు, ఈవో సి కోఆర్డినేటర్ డాక్టర్ దీకొండ .తిరుపతి , బోధన బోధనేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# విశాల్ ఫ్యాబ్రిక్స్ లిమిటెడ్. టాప్ క్వాలిటీ డెనిమ్ ఫ్యాబ్రిక్స్‌తో డెనిమ్ విప్లవానికి నాంది

VISHAL FABRICS LTD
ANYONE ANYTIME ANYWHERE

సోమాజిగూడ/మేజర్ న్యూస్:విశాల్ ఫ్యాబ్రిక్స్ లిమిటెడ్, 1985లో స్థాపించబడిన ఒక టెక్స్‌టైల్ కంపెనీ మరియు అహ్మదాబాద్‌లోని చిరిపాల్ గ్రూప్‌లో భాగం, రంగులు వేసిన నూలు, డెనిమ్ మరియు కస్టమ్ టెక్స్‌టైల్ వర్క్‌లతో సహా అనేక రకాల బట్టలను తయారు చేస్తుంది మరియు పంపిణీ చేస్తుంది. నాణ్యత మరియు స్థిరత్వం కోసం సర్టిఫికేట్ పొందారు, వారు తమ సేకరణలు మరియు క్లయింట్-నిర్దిష్ట ఉద్యోగాలు రెండింటి కోసం డెనిమ్ మరియు ఇతర ఫ్యాబ్రిక్‌లకు రంగులు వేయడం, ప్రింటింగ్ చేయడం మరియు ప్రాసెస్ చేయడంలో ప్రత్యేకత కలిగి ఉన్నారు.వారి బట్టలు 100 శాతం కాటన్, కాటన్ మిశ్రమాలు మరియు మోడల్ వంటి వివిధ కంపోజిషన్‌లలో వస్తాయి మరియు అవి స్ట్రెచ్ డెనిమ్ యొక్క ప్రముఖ సరఫరాదారు. ఇన్నోవేషన్‌పై దృష్టి సారించి, వారు విభిన్న ముగింపులు, నేత, మిశ్రమాలు మరియు రంగులను అందిస్తారు. వారి విస్తృతమైన ఉత్పత్తి సామర్థ్యం గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లోని బహుళ సౌకర్యాల నుండి వచ్చింది మరియు వారు ప్రసిద్ధ అంతర్జాతీయ ఫ్యాషన్ బ్రాండ్‌లతో సహా ఖాతాదారుల ఆకట్టుకునే జాబితాను కలిగి ఉన్నారు.విశాల్ ఫ్యాబ్రిక్స్ లిమిటెడ్ టాప్ క్వాలిటీ స్ట్రెచ్ డెనిమ్ ఫాబ్రిక్ యొక్క ప్రధాన సరఫరాదారు, ఇది అన్ని వయసుల ప్రజలలో బాగా ప్రాచుర్యం పొందింది. వి. ఎఫ్ .ఎల్. అంటే నే డెనిమ్ విప్లవం, ఇది ఫ్యాషన్‌కు సమానత్వాన్ని తిరిగి తీసుకువస్తుంది మరియు మార్కెట్ ట్రెండ్‌ను ఎప్పటికీ మారుస్తుందనీ సంస్థ ప్రతినిధులు తెలిపారు.

# మెడికల్ ఆఫీసర్ సాల్మన్ రాజు అరచకాలపై డిసికి ఫిర్యాదు చేసిన పారిశుద్ధ్య కార్మికులు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : గత సంవత్సర కాలంగా మూసాపేట్ సర్కిల్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సాల్మన్ రాజ్ అరాచకాలు తట్టుకోలేక శానిటేషన్ విభాగంలో పనిచేస్తున్న సానిటరీ ఫీల్డ్ అసిస్టెంట్ ఎస్ఎఫ్ఎ లు డిప్యూటీ కమిషనర్ కు గురువారం ఫిర్యాదు చేశారు. శానిటేషన్ విభాగంలో పని చేస్తే పారిశుద్య కార్మికుల సమస్యలపై (డెత్ ఫైల్స్,మెడికల్ ఫైలు )పెండింగ్ లో ఉన్నాయని వాటిని పరిష్కరించాలని కోరారు. వారికి ఇవ్వాల్సిన సామాగ్రి అనగా (సున్నం,బ్లీచింగ్, చీపుర్లు )సకాలంలో అందట్లేవని ఇచ్చే సామాగ్రి కూడా అరకొరగా ఇస్తున్నారు అని మెడికల్ ఆఫీసర్ అడగడంతో నా మీద మీటింగ్ లో పై అధికారి గారి దగ్గర చెప్తారా అని నన్ను డైరెక్ట్ మీరు అడిగే అంత దమ్ముందా, మీ అంతు చూస్తా అని బెదిరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దుర్భాషలాడి వ్యక్తిగతంగా ఎస్ ఎఫ్ ఏ లను కొట్టడానికి ప్రయత్నించడం జరిగిందన్నారు. మా హక్కులను అడగడం కూడా తప్ప అని ప్రశ్నించడంతో వారిని వ్యక్తిగతంగా దూషిస్తూ బూతు మాటలతో వ్యక్తిగతంగా దాడి చేయడం జరిగిందన్నారు. ఈ ప్రక్రియను ఖండిస్తూ సర్కిల్ లో పనిచేస్తున్న ఎస్ఎఫ్ఎల్ అందరూ విధులు బహిష్కరించి ఆఫీస్ గేట్ దగ్గర నిరసన కార్యక్రమం నిర్వహించారు. పెద్ద ఎత్తున మెడికల్ అధికారికి వ్యతిరేక నినాదాలు చేసి ఆ తర్వాత డిప్యూటీ కమిషనర్ రమేష్ కి ఫిర్యాదు చేశారు.

# 24 స్టార్టప్‌లకు మద్దతు ఇస్తున్న భారత దేశం యొక్క మొట్టమొదటి స్పేస్ యాక్సిలేటర్

హైదరాబాద్, మేజర్‌న్యూస్: కేంద్రీకృత స్పేస్ యాక్సిలేటర్‌ను ప్రత్యేకంగా భారతదేశంలో ఉంచాలని ఎంచుకున్నామని తెలిపారు. ఎడబ్ల్యుఎస్ ఏరోస్పేస్, శాటిలైట్ బిజినెస్ డైరెక్టర్ క్రోసియర్. రికార్డు స్థాయిలో కొత్త భారతీయ అంతరిక్ష స్టార్టప్‌లు ఏర్పాటు అవుతున్నాయని వెల్లడించారు. ఇస్రో, ఇన్-స్పేస్ భారత ప్రభుత్వం నుండి బలమైన మద్దతు ఉందని పేర్కొన్నారు. భారత దేశం సాంకేతిక రంగంలో ప్రపంచంలోనే అత్యుత్తమ విద్యావంతులు, నైపుణ్యం కలిగిన ప్రతిభను కలిగి ఉందని తెలిపారు. ఈ ఉత్తేజకరమైన కార్యక్రమంలో అనేక ప్రతిభావంతులైన స్పేస్ స్టార్టప్‌లు పాల్గొనడం పట్ల మేం సంతోషిస్తున్నామని అన్నారు. షార్ట్‌లిస్ట్ చేసిన స్టార్టప్‌లు ఎడబ్ల్యుఎస్ క్రెడిట్‌లలో సంచితంగా యుఎస్ 100,000 వరకు అందుకుంటాయని వెల్లడించారు. వాటి పరిష్కారాలను రూపొందించడానికి, స్కేల్ చేయడానికి మద్దతు నిస్తాయని అన్నారు. యాక్సిలేటర్‌కు ఇన్నోవేషన్ హబ్, ఎకోసిస్టమ్ ఎనేబుల్ అయిన టీ హబ్, ఎడబ్ల్యుస్ ప్రీమియర్ పార్ట్‌నర్ మద్దతు ఇస్తున్నాయని వెల్లడించారు.

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE CUM XIV ADDL MM AT: HAYATHNAGAR.
O.S. No. 430 of 2024
Between:
N.V.G.S. KRISHNA BABU & ANOTHER ... Plaintiffs
And
1 BANDARI VEERESHAM
2 All Concerned ... Defendants
NOTICE
To,
All Concerned ...Defendant No.2
Please take notice that the above named plaintiffs filed a suit for declare the plaintiffs are the absolute owner and possessor of the Open Land bearing Plot No: 280, admeasuring 300 Sq.Yards, equivalent to 250.80 Sq. Meters, in Survey Nos. 193, 194, 196 & 198, situated at PEDDA AMBERPET VILLAGE, presently ABDULLAPURMET MANDAL, Ranga Reddy District and bounded by: North: Plot No. 263, South: Road 66 Feet Wide, East: Plot No. 279, West: Road 30 Feet Wide.
If any persons are having objection or right, title, interest and claim whatsoever in and over the aforementioned property and the legal heir of Late Smt. N.SUDHA RANI W/o N.V.G.A. KRISHNA BABU they may appear before the Hon'ble Court on Dt: 16/07/2024 at 10:30 A.M., if you fails to appear before the Hon'ble Court on the above said date and time, the case will be decided in your absence as per Law.
//BY ORDER OF THE HON'BLE COURT//
Sd/- M/s. CH.SURESH,
K.RAMA MURTHY, Advocates,
Plot No.149, H.No.4-13-86/11,
Huda Sai Nagar Colony,
Vanasthalipuram, Hyderabad-70.
Cell:9848597228.
Counsel for the Plaintiffs

సూర్య



# ఎమ్మెల్యేను కలిసిన జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి జోన్ జోనల్ కమీషనర్ నియమితులైన ఉపేందర్ రెడ్డి ని గురువారం ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీని వివేకానంద నగర్ లోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ జెడ్ సి ఉపేందర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో నెలకొన్న పలు సమస్యలు , చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై జోనల్ కమీషనర్ తో చర్చించారు. పెండింగ్ లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని, అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని అన్నారు. అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసి , పనులను వేగవంతంగా పూర్తి చేయాలనీ అన్నారు. వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని , ఎదురయ్యే సమస్యల పట్ల పూర్తి స్థాయిలో సన్నద్ధం అయ్యేలా అధికారులకు అదేశాలు ఇవ్వాలని అన్నారు. అదేవిధంగా చెరువుల సుందరీకరణ , పార్క్ లు అభివృద్ధి చేపట్టాలని, రోడ్ల మరమ్మతులు చేపట్టాలని సూచించారు. దీంతో జోనల్ కమిషనర్ ఉపేందర్ సానుకూలంగా స్పందించారు.

# కార్పోరేషన్ అభివృద్ధికి శాయశక్తులా కృషి : డిప్యూటి మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్

- రూ. 5 లక్షల వ్యయంతో డ్రైనేజీ పనులను ప్రారంభించిన డిప్యూటి మేయర్
- ఎల్లప్పుడు ప్రజలమధ్యే ఉంటా
- సమస్యలను నా దృష్టికి తీసుకవస్తే పరిష్కారానికి కృషి







జవహర్ నగర్, మేజర్న్యూస్ః జవహర్నగర్ మున్సిపల్ కార్పోరేషన్ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని డిప్యూటి మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ అన్నారు. కార్పోరేషన్లోని 8వ డివిజన్లో కాలనీవాసుల సొంత నిధులు, ఉప మేయర్ సహకారంతో సుమారు రూ. 5 లక్షల వ్యయంతో నిర్మించనున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను స్థానిక ప్రజలతో కలిసి గురువారం డిప్యూటి మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ...8వ డివిజన్లో సమస్యలు లేకుండా పరిష్కరిస్తామన్నారు. కార్పోరేషన్లోనే 8వ డివిజన్ను ఆదర్శంగా తీర్చిదిద్దుతానని తెలిపారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకరావాలని కోరారు. అనంతరం ఎల్లప్పుడు ప్రజల మధ్యే ఉంటూ, అభివృద్ధికి కృషి చేస్తున్న డిప్యూటి మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ను స్థానిక ప్రజలు ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులురంగా శ్రీమన్నారయణ, బాలరాజు, దయాకర్, నర్శింహులు, మహిళలు భారతి, రజిత, కాలనీవాసులు తదితరులు పాల్గోన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న ఓ ప్రైవేట్ స్కూల్




సీతాఫలమండి, మేజర్ న్యూస్: సికింద్రాబాద్ నియోజకవర్గంలోని సీతాఫలమండి డివిజన్ లో శ్రీ వైష్ణవి స్కూల్ నిబంధనలకు విరుద్ధంగా ఉంది. స్కూలు పిల్లలకి ఆడుకోవడానికి ప్లే గ్రౌండ్ లేకుంనా పర్వాలేదు, కానీ ఆ భవనంలో అక్రమ సెల్లారు పైన, బ్యాంకు ఆపైన ఫంక్షన్ హాల్ ఉన్నా ఈ భవనంలో ప్రమాదం ఏదైనా జరిగితే, పోవటానికి లిఫ్టు సౌకర్యం కూడా సరిగా లేదు. ఇది కాక స్కూల్ వదిలినప్పుడు పిల్లలు బయటకి రాగానే మెయిన్ రోడ్డు ని ఆనుకొని ఉండడం వల్ల విద్యార్థులు స్కూలు వదిలినప్పుడు పిల్లలు అడుగుపెట్టగానే మెయిన్ రోడ్డు ఉంది. ఇది ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని పేరెంట్స్ చెప్తున్నా యాజమాన్యం పట్టించుకోవడం లేదని స్కూలు వదిలినప్పుడు వందల సంఖ్యలో బయటకు వస్తే ట్రాఫిక్ జామ్ అయి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని పలువురు పేరెంట్స్ చెప్తున్నా స్కూల్ యాజమాన్యం పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. విద్యార్థులకు ఏ మాత్రం సేఫ్టీ లేని ఈ వైష్టవి స్కూల్ పై తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు, పేరెంట్స్ కోరుతున్నారు.

# మల్లయోధురాలను సన్మానించిన చిన్న శ్రీశైలం యాదవ్

జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్: తమిళనాడు సేలం జిల్లా లో జూన్ 28 నుండి 29 వరకు జరిగిన సౌత్ ఇండియన్ అండర్23 రెజ్లింగ్ ఛాంపియన్షిప్ రెజ్లింగ్ 2024 పోటీల్లో 68 కేజీల విభాగం లో కాంస్య పతక విజేతగా నిలిచిన మల్లయోధులు ఎం శ్రావణి ని మల్లయోధుల ప్రోత్సాహకులు వి.చిన్న శ్రీశైలం యాదవ్ సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత క్రీడలు, వివిధ పోటీలలో పాల్గొంటూ ముందుండాలని సూచించారు. యూసఫ్ గూడ కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియం లో రెజ్లర్ విజయ్ కుమార్ 92 కేజీలు కాంస్య పతక విజేత గా నిలిచారు. స్టేడియం రెజ్లింగ్ కోచ్విరెజ్లర్ ఖ్యాతం శ్రీకాంత్ యాదవ్ పాల్గొన్నారు.



# సిఐ ముత్తుకు శుభాకాంక్షలు తెలిపిన నాయి బ్రాహ్మణ సేవా సంఘం



కూకట్ పల్లి మేజర్ న్యూస్: కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ ఇటీవల నూతన స్టేషన్ హౌస్ ఆఫీసర్ గా బాధ్యతలు స్వీకరించిన కొత్తపల్లి ముత్తు ను గురువారం నాయి బ్రాహ్మణ సేవా సంఘం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో సంఘాలు వారు పోలీసులకు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్ నాయి, ప్రధాన కార్యదర్శి వెంకటేష్ నాయి, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు నరసింహులు నాయి, తదితరులు పాల్గొన్నారు.

# చిలకలగూడా కట్టమైసమ్మ దేవాలయంలో బోనాల జాతర ఏర్పాట్లపై సమన్వయ కమిటీ ఏర్పాట్లు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: చిలకలగూడా కట్ట మైసమ్మ దేవాలయంలో ఈ నెల 28, 29 తేదీల్లో జరగనున్న అమ్మవారి బోనాల పండుగను పురస్కరించుకొని గురువారం ఆలయంలో బోనాల జాతర ఏర్పాట్లపై జీహెచ్ఎంసి, జలమండలి, లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ పోలీసులు, ఆలయ కమిటీ ప్రతినిధులు సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ఆదం సంతోష్ కుమార్ హాజరై అమ్మవారి బోనాల జాతర పండుగ సందర్భంగా అధికారులంతా తమ శాఖ పరమైన ఏర్పాట్లను పక్కాగా చేపట్టాలని, భక్తులకు అసౌకర్యం కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆలయ చైర్మన్ గుంటి కృష్ణ, ఈఓ మహేందర్, డీజీఎం వై. కృష్ణ, ఇన్స్పెక్టర్ అనుదీప్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# 5న నిర్వహించే మహాధర్నాకు పింఛన్దారులు పెద్ద సంఖ్యాలో తరలిరావాలి

వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు ఎన్ వినయ్



జవహర్ నగర్, మేజర్న్యూస్ః ఎన్నికల ముందు ఫించన్లు పెంచుతామని చెప్పి గద్దెనెక్కాక దివ్యాంగుల ఫించన్ పెంచకుండా కాలం గడుపుతున్న రేవంత్రెడ్డి సీఎంగా ఉండే అర్హతలేదని వెంటనే రాజీనామ చేయాలని వికలాంగుల హక్కుల పరాట సమితి మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు ఎన్ వినయ్ డిమాండ్ చేశారు. జవహర్నగర్ మున్సిపల్ కార్పోరేషన్లో దివ్యాంగులతో కలిసి ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసదర్భంగా ఆయన మాట్లాడుతూ....ఎన్నికల ముందు హమీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నెలలు గడుస్తున్న అమలు చేయకపోవడం బాధకరమన్నారు. హమీలను అమలు చేయకుంటే పాలించే అధికారం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం దివ్యాంగులకు రూ. 6వేలు, వృద్దులు, వితంతువులకు రూ. 4వేలు పెంచిన ఫింఛన్లను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఎంఆర్పిఎస్, విఎచ్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు జులై 5న జిల్లాలో నిర్వహించే మహదర్నాకు పింఛన్దారులుపెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపుపిచ్చారు. ఈకార్యక్రమంలో దివ్యాంగులు గంగపుత్ర శ్రీనువాస్, ఆర్కృష్ణ నాయక్, నర్శింహ, చంద్రయ్య, శ్రీశైలం, పవన్, నిజాముద్దీన్ రోజా, రాణి, సుగుణ, సావిత్రి తదితరులు పాల్గోన్నారు.

# డీఎంఈతో ఏఐటీయుసీ నేతల సమావేశం



హిమాయత్ నగర్ ,మేజర్ న్యూస్ : 2022లో టెండర్ పిలిచే సమయంలో టి ఎస్ ఎం ఎస్ ఐ డి సి వారు, అప్పటి డైరెక్టర్ మెడికల్ ఎడ్యుకేషన్ కార్మికుల జీతాల చెల్లింపు విషయంలో సరైన అవగాహన లేకుండా టెండర్ షెడ్యూల్లో జీవో నెంబర్ 60 ప్రకారం జీతాలు చెల్లించాలని పొందుపరిచారు. అనంతరం ఆ జీవోను పక్కకు పెట్టి మరొక మారు సర్కులర్ విడుదల చేసి ఆ సర్కులర్ ప్రకారం జీతాలు చెల్లించాలని తెలియజేయడంతో గందరగోళం ఏర్పడి కార్మికులకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. ఆ విషయంపై అనేక మార్లు వినతి పత్రాలు ఇచ్చిన పరిష్కారం కాకపోవటంతో ఇప్పటికీ కార్మికులకు తీవ్ర అన్యాయం జరుగుతున్నదని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) రాష్ట్ర అధ్యక్షులు ఎండి యూసుఫ్, ప్రధాన కార్యదర్శి ఎం నరసింహ, తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ (రెగ్యులర్) రాష్ట్ర అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డిలు అన్నారు. ఈ మేరకు గురువారం వారు డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ తో సమావేశమై, చర్చించి పరిష్కారం కొరకు వినతి పత్రం అందజేశా రు.టెండర్ లో ఎక్కువ డబ్బులు కార్మికుల జీతాలతోనే ముడిపడి ఉన్నందున జీతాల విషయంపై సరైన క్లారిటీ లేకుండా ఒకసారి జీవో నెంబర్ 60 ప్రకారం అని, మరొక మారు సర్కులర్ ప్రకారం అని ఇలా రెండు విధాలుగా ఉండటం వలన ఆ విషయాన్ని కాంట్రాక్టర్లు తమకు అనుకూలంగా మార్చుకొని కార్మికులకు అన్యాయం చేస్తున్నారని వారు ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ విషయంపై బుధవారం జరిగిన ధర్నా విషయాన్నీ గుర్తించిన డిఎంఇ, యూనియన్ నాయకులతో సమావేశం నిర్వహించి కార్మికుల జీతాల చెల్లింపు, పిఎఫ్ విషయాల పైన క్లారిటీ తీసుకున్నారనిన్ తెలిపారు తెలిపారు.

కార్మికులకు జీవో ప్రకారం జీతాలు చెల్లించేందుకు ఇప్పుడు ఇస్తున్నటువంటి రూ. 7500 నుంచి రూ.10 వేలకు పెంచాలని అప్పుడే కార్మికులకు న్యాయం జరుగుతుందని వారు చెప్పారు. చట్ట ప్రకారం కార్మికులకు రావలసినటువంటి పండగ , జాతీయ, ఆర్థిక సెలవులు అమలు చేయాలని వారు ఈ సందర్భంగా డిఎమ్ ఇ కు వివరించారు. దాదాపు 20వేల మంది ప్రభుత్వ ఆసుపత్రుల్లో కాంట్రాక్ట్ శానిటేషన్, పేషెంట్ కేర్, సెక్యూరిటీ కార్మికులు గా పనులు నిర్వహిస్తున్నారని వివరించారు. కాంట్రాక్టర్లకు ఇస్తున్నటువంటి బిల్లులలో అధిక శాతం కార్మికుల జీతాలతో ముడిపడి ఉన్నదని అన్నారు. తక్కువ శాతం మాత్రమే మెటీరియల్, ఇన్ఫ్రాస్ట్రక్చర్కు నిధులు అవసరమవుతున్నందున కార్మికుల జీతాలను సరి చేయడం ద్వారా ప్రభుత్వాసుపత్రిలో సక్రమంగా నడిచేందుకు అవకాశం ఉంటుందని వారు ఈ సందర్భంగా వివరించారు.డి ఎం ఈ వివరణ:-వైద్య ఆరోగ్యశాఖ మాత్యులు దామోదర రాజనర్సింహ ఈ విషయంపై వివరమైన రిపోర్టు అడిగారని తెలిపారు. తొందరలోనే కార్మికుల, ఇతర సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని వారు యూనియన్ ప్రతినిధులకు హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## అల్లూరి సీతారామరాజు, వంగవీటి మోహన్ రంగాలకు నివాళులర్పించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :అల్లూరి సీతారామరాజు, వంగవీటి మోహన రంగా జయంతి సందర్భంగా బాలాజీనగర్ డివిజన్ పరిధిలోని కేపిహెచ్ బి కాలనీ రోడ్ నెంబర్ 1 పార్క్ లో నెలకొల్పిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు విగ్రహానికి, కేపిహెచ్ బి కాలనీ టెంపుల్ బస్టాప్ దగ్గర నెలకొల్పిన వంగవీటి మోహనరంగా విగ్రహానికి కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, సీనియర్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు, కేపీహెచ్.బి కార్పొరేటర్ మందాడి శ్రీనివాసరావు కలసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి కో ఆర్డినేటర్ సతీష్ అరోరా, డివిజన్ అధ్యక్షులు ప్రభాకర్ గౌడ్, శ్యామల రాజు , వర్మా, రంగమోహన్, పాతూరి గోపి, నాగేశ్వర్ రావు, ధనలక్ష్మి, రాజేష్ రాయ్, దినేష్, జాన్ మోజెస్ తాదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



కూకట్ పల్లి మేజర్ న్యూస్, శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ శంశిగుడా పరిధిలోని ఇంద్రహిల్స్, మహంకాళి నగర్ లోని సీసీ రోడ్ల కొరకు గతంలో యాభై లక్షల రూపాయల నిధులు మంజూరై ఇప్పుడు నిర్మాణ పనులు జరుగుతున్న సీసీ రోడ్లను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పరిశీలించారు. అదేవిధంగా శివాలయం వద్ద పైప్ లైన్స్ పగిలి రోడ్డు మీద నీరు పొంగుతుండడంతో వాటర్ వర్క్స్ అధికారులతో కలిసి కార్పొరేటర్ అక్కడ పరిస్థితులను సమీక్షించి వెంటనే భూగర్భ పైప్ లైన్ మరమ్మత్తు పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ సీసీ రోడ్డు నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీ పడకుండా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. రోడ్డును మంచిగా లెవెలింగ్ చేసి వర్షపు నీరు నిలిచిపోవడం వంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలతో నిర్మాణ పనులను పూర్తి చేయాలని అన్నారు. కార్యక్రమంలో సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, వెంకట్ నాయక్, షౌకత్ అలీ మున్నా, నాగేషగౌడ్, రవీందర్, రాజుగౌడ్, వాటర్ వర్క్స్ మేనేజర్ ఝాన్సీ, సూపర్వైజర్ శివ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ పేరుతో మొక్క

### ప్రధానమంత్రి నరేంద్రమోదీ పిలుపు మేరకు ఏక్ పేడ్ మా కే నామ్



జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్‌బీ అమ్మ కోసం ఈ సంవత్సరం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక ఉదయం ప్రారంభమైంది అమ్మ పేరుపై ఒక చెట్టు ఉద్యమాన్నీ...ఎక్ పేడ్ మా కే నామ్ పేరుతో ప్రారంభించామని ప్రధాని నరేంద్రమోదీ పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ పిలుపుమేరకు లిఏక్ పేడ్ మా కే నామ్‌లి అమ్మ పేరుపై ఒక చెట్టు సందర్భంగా ఖైరతాబాద్ మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతల రామ చంద్ర రెడ్డి అమ్మ పేరు మీద గురువారం జుబ్లీహిల్స్ డివిజన్ ఇందిరానగర్ సాగర్ సొసైటీ కాలనీ,బూత్ నెం 130 లో బిజెపి నాయకులతో కలసి చెట్టు మొక్క నాటారు. అమ్మ పేరు మీద ప్రపంచంలోని అన్ని దేశాల ప్రజలందరూ ఒక చెట్టు నాటాలని మాన్ కి బాత్ వేదికగా ప్రధానమంత్రి మోదీ పిలుపుమేరకు ప్రజలందరూ ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని చింతల విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ బిజెపి నాయకులు,కార్యకర్తలు,మహిళలు మరియు బూత్ నెం 130 కమిటీ అధ్యక్షులు,కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## ప్రజా సమస్యలకు వెంటనే పరిష్కారం చూపాలి

### సిబ్బందిని ఆదేశించిన కమిషనర్ జకియా సుల్తానా



ఎల్బీనగర్,మేజర్ న్యూస్: ఎల్బీనగర్ సర్కిల్ కార్యాలయం నందు డిప్యూటీ కమిషనర్ జకీయ సుల్తానా ఆధ్వర్యంలో సర్కిల్ కార్పొరేటర్లతో మరియు ఉన్నత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. వర్షాకాలం నేపథ్యంలో ఎక్కడ కూడా వాటర్ స్టాగ్నేషన్ లేకుండా చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్లు సూచనల మేరకు అధికారులని ఆదేశించడం జరిగింది. రానున్న బోనాల పండుగ సందర్భంగా ప్రతి ఆలయం వద్ద లైటింగ్ అరేంజ్మెంట్స్ ఆలయాల వద్ద మరో మట్టి మరమ్మత్తులు మరియు శానిటేషన్ చేపట్ట వలసిందిగా కార్పొరేటర్లు అధికారులను కోరడమైనది ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ వారు కొట్టివేసిన చెట్ల కొమ్మలను వెంటవెంటనే తీసివేయాలని వర్షా కాలం దృష్టిలో ఉంచుకుని దోమల నరకట్టేందుకు ప్రతి కాలనీలో ఫాగింగ్ చేపట్టాలని ప్రతి డివిజన్ కు కొత్త వీధిలైట్లు మంజూరు చేయాలని కార్పొరేటర్లు అధి కారు లను కోరడం జరిగింది. ఈ వర్షాకాలం నేపథ్యంలో ఎక్కడ మ్యాన్ హోల్స్ మూ తలు తెరిచి ఉంచరాదని వాటర్ వర్క్స్ ఏఈ లను మెయింటినెన్స్ ఆదే శించ డం జరిగింది. ఈ సమావేశంలో కార్పొరేటర్లు, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



కరీంనగర్ జిల్లా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం భార్య రూపాదేవి ఇటీవల అనారోగ్య సమస్యలతో మరణించింది. ఆల్విన్ కాలనీ డివిజిన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఎమ్మెల్యే సత్యం ని పరామర్శించారు. సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, గోపిచారి, షౌకత్ అలీ మున్నా, నరేందర్, పోశెట్టిగౌడ్, నాగేషగౌడ్, అనిల్, రవీందర్, రాజుగౌడ్ తదితరులు ఉన్నారు.

భారత స్వాతంత్ర్యం కోసం పోరాడిన యోధుడు, మన్యం వీరుడు, అగ్గి పిడుగు అల్లూరి సీతారామారాజు జయంతి సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఉషాముళ్ళపూడి కామన్ వద్ద అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు . కార్యక్రమంలో సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, షౌకత్ అలీ మున్నా, పోశెట్టిగౌడ్, రాజుగౌడ తదితరులు పాల్గొన్నారు.



## నూతన అధ్యక్షుడిగా గ్యాన్ మోటె ధర్మవీర్ - డెక్కన్ మానవ సేవా సమితి



సికింద్రాబాద్ మేజర్ న్యూస్ : డెక్కన్ మానవ సేవ సమితి ప్రతినిధులు అత్తిలి శ్రీనివాస్ గౌడ్ తో కలిసి వెస్ట్ మారేడ్పల్లి లోనే ఎమ్మెల్యే శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఈనెల 7 వ తేదీన జరిగే నూతన కమిటీ ఎన్నికలలో భాగంగా అధ్యక్షుడిగా ఎన్నుకో నున్న గ్యాన్ మోటె ధర్మవీర్ ను తలసాని శ్రీనివాస్ యాదవ్ కి కమిటీ సభ్యులు పరిచయం చేశారు. నూతనంగా అధ్యక్షుడిగా ఎన్నుకో నున్న గ్యాన్ మోటె ధర్మవీర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అభినందించారు.

# యువతకు స్ఫూర్తి 'అల్లూరి'

● సీతారామరాజు 127వ జయంతి వేడుకలలో కొనియాడిన వక్తలు ● మధురానగర్ సంక్షేమ సమితి ఆధ్వర్యంలో ఘనంగా అల్లూరి జయంతి వేడుకలు ● దాతల సహాయంతో పేద విద్యార్థులకు ఆర్థిక సాయం







వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: భారత స్వాతంత్ర్య ఉద్యమంలో మహోజ్వలంగా వెలిగిన వేగుచుక్క, విప్లవజ్యోతి అల్లూరిని నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలని వక్తలు కొనియాడారు. వెంగళరావునగర్ డివిజన్ పరిధిలోని మధురానగర్ సంక్షేమ సమితి ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు 127వ జయంతి వేడుకలను గురువారం కాలనీలోని సాగి రామక్రిష్ణం రాజు సామాజిక భవనంలో ఘనంగా నిర్వహిం చారు. ముందుగా సీతా రామ రాజు చిత్రపటానికి పూలమాల వేసి ఆహ్వానితులు సత్యనారా యణ రాజు, సుబ్బరాజు, కృష్ణంరాజు సంక్షేమ సమితి కార్యవర్గ సభ్యులతో కలిసి జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు స్వాతంత్ర్యం కోసం చేసిన వీరోచిత పోరాటాన్ని గుర్తు చేశారు. సంక్షేమ సమితి అధ్యక్షులు కోడే సాంబశివరావు మాట్లాడుతూ చిన్న వయసులోనే సీతా రామరాజు దేశం కోసం ప్రాణాలర్పించారన్నారు. అగ్గి పిడుగు అల్లూరి తెల్ల దొరల గుండెల్లో రైళ్లు పరిగెత్తించిన మన్నెం వీరుడని, భరతమాత దాస్య శృంఖలాలను తెంచడానికి ప్రాణాలను సైతం లెక్కచేయని విప్లవజ్యోతి ఆయన అని పేర్కొన్నారు. ఉపాధ్యక్షులు సీహెచ్ ఎస్ ఎన్ రాజు మాట్లాడుతూ బ్రిటీష్ వారు మన్నెంలోని అమాయక ప్రజలను పెడుతున్న చిత్రహింసలకు చలించి ఆ సమస్యలకు భరత వాక్యం పాడడానికి నడుం బిగించారన్నారు. సాయుధ పోరాటంతోనే స్వాతంత్ర్యం సిద్ధిస్తుందని భావించి పోరాట పంథాను ఎంచుకొని తన 27వ వయస్సులోనే ప్రాణ త్యాగం చేశారని గుర్తుచేశారు. ఈ సందర్భంగా అక్షరజ్యోతి శ్రీ అల్లూరి సీతారామరాజు, ఆచార్య జయశంకర్ పేర్లమీద సంక్షేమ సమితి వారు పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్ రూపంలో 5 మంది దాతల చేతుల మీదుగా సాయం అందించారు. అనంతరం కుమారి రొక్కం రుషిత నాయుడు కూచిపూడి నాట్యం ప్రదర్శి ంచి సభికులను ఆనంద పరవశులను చేసింది. ఈ సందర్భంగా సంక్షేమ సమితి కార్యవర్గ సభ్యులు కుమారి రుషితను సన్మానించారు. సంక్షేమ సమితి కోశాధికారి ఉప్పలయ్య మాట్లాడుతూ ఇప్పటివరకు అక్షరజ్యోతి కార్యక్రమానికి ధన సహాయం చేసిన దాతల వివరాలు తెలియజేసి వారికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఉప్పలయ్య వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమానికి కాలనీ వాసులు సంక్షేమ సమితి ప్రస్తుత, పూర్వ సభ్యులు హాజరయ్యారు.

# నానోకు పెరుగుతున్న ప్రాధాన్యత

## గీతం అతిథ్య ఉపన్యాసంలో సదరన్ డెన్మార్క్ విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ వై.కె.మిశ్రా



హైదరాబాద్ ,మేజర్ న్యూస్ ప్రతినిధి: నానో మెటీరియల్స్ కు ప్రాధాన్యత పెరుగుతోందని, వాటిపై విశేష రీతిలో పరిశోధనలు జరుగుతు న్నట్టు దక్షిణ డెన్మార్క్ విశ్వవిద్యాలయంలోని స్మార్ట్ మెటీరియల్స్ విభాగాధిపతి ప్రొఫెసర్ యోగేంద్ర కుమార్ మిశ్రా చెప్పారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ 'అధునాతన సాంకేతికతల కోసం టెట్రా పోడ్స్-ఆధారిత స్మార్ట్ మెటీరియల్స్'అనే అంశం పై గురువారం ఆయన ఆతిథ్య ఉపన్యాసం చేశారు. స్మార్ట్ 3డీ నానో మెటీరియల్స్ అభివృఎద్ధి లో సంక్లిష్ట ఆకారవు నానోస్ట్రక్చర్ల ప్రాముఖ్యత గురించి ప్రొఫెసర్ మిశ్రా వివరించారు. జింక్ ఆక్సైడ్ టెట్రాపోడ్ లను సంశ్లేషణ చేయడం కోసం జ్వార-ఆధారిత ఒక అడుగు (సింగిల్-స్టెప్ ) విధానాన్ని ఆయన ప్రముఖంగా ప్రస్తావించడంతో పాటు వివిధ సాంకేతిక అనువర్తనాలలో వాటి బహుముఖ ప్రజ్ఞను ప్రదర్శించారు. ఈ టెట్రా పోడ్ లు అనువైన సిరామిక్స్ రూపంలో సూక్ష్మ రంధ్రం గల పరస్పరం అనుసంధానించిన త్రీడీ నానో నెట్ వర్క్ లను రూపొందించడానికి అనుకరణాలుగా ఇవి ఉపకరించడంతో పాటు ఆవిష్కరణలకు కొత్త అవకాశాలను తెరుస్తాయన్నారు. అంతేకాకుండా, కార్బన్లు, నెట్రెయిడ్ లు, ఆక్సైడ్ లు, పాలిమర్లు, హైడ్రోజెల్స్ వంటి విస్తృఎత శ్రేణి పదార్థాలను ఉపయోగించి బోలు టెట్రాపోడల్ 3డీ నెట్ వర్క్ ల తయారీకి ఈ 3డీ నెట్ వర్క్ ల త్యాగపూరిత టెంప్లేట్లుగా ఎలా ఉపయోగపడతామో ప్రొఫెసర్ మిశ్రా ప్రదర్శించారు. ఈ ప్రత్యేకమైన వ్యూహం 3డీ నానో మెటీరియల్స్ ఇంజనీరింగ్, అధునాతన సాంకేతిక అనువర్తనాల కోసం అద్భుతమైన అవకాశాలను అందిస్తుందన్నారు. ఈ సందర్భంగా పలువురు అధ్యాపకులు లేవనెత్తిన సందేహాలకు ఆయన సుదీర్ఘ వివరణ ఇచ్చి,వారిని సమాధానపరిచారు. తొలుత, భౌతికశాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సయన్ చౌధరి అతిథిని పరిచయం చేసి, కార్యక్రమాన్ని నిర్వహించారు. భౌతిక-రసాయన శాస్త్రాల విభాగాధిపతులు ప్రొఫెసర్ టి. విశ్వం, డాక్టర్ గౌసియా బేగంలు స్మార్ట్ మెటీరియల్స్ రంగంలో చేసిన విలువైన కృఎషిని గుర్తిస్తూ ప్రొఫెసర్ మిశ్రాను సత్కరించారు.



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సికింద్రాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకుడు గంట రాజు సాగర్ కుటుంబ సమేతంగా శ్రీ తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ ఆ ఏడుకొండల వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ఉభయ రాష్ట్రాల ప్రజలు సుఖశాంతులతో ఉండాలని ఆశిస్తున్నాను అని తెలిపారు.

# వినూత్న బర్త్ కేర్ ప్రాక్టీషనర్ (బర్త్ డౌలా) సర్టిఫికెట్ కోర్సు హైదరాబాద్‌లో ప్రారంభం

## ఫెర్నాండెజ్ ఫౌండేషన్ యూనివర్శిటీ ఆఫ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో మొదలయిన కోర్సు



సోమాజిగూడ/మేజర్ న్యూస్: ఫెర్నాండెజ్ ఫౌండేషన్ యూనివర్శిటీ ఆఫ్ హైదరాబాద్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న బర్త్ కేర్ ప్రాక్టీషనర్ (బర్త్ డౌలా) సర్టిఫికేట్ కోర్సు గురువారం ప్రారంభమైంది. ప్రసవ సమయంతో పాటు ప్రసవానికి ముందు - ఆ తరువాత కూడా తల్లులకు అవసరమైన మద్దతును ఇవ్వడానికి అవసరమైన నైపుణ్యాలు, విజ్ఞానంతో ప్రత్యేకంగా ఔత్సాహిక బర్త్ ప్రొఫెషనల్లను సన్నద్ధం చేయడానికి ఈ కోర్సు రూపొందించబడింది. ఇందులో భాగంగా సెల్ఫ్-పేస్డ్ ఆన్లైన్ శిక్షణను తప్పనిసరిగా అడ్మిషన్ నుండి రెండు సంవత్సరాలలోపు పూర్తి చేయాలి ఉంటుంది. ప్రాథమిక, ఇంటర్మీడియట్, అధునాతన కోర్సులుగా రూపొందించబడిన ఈ 3 విభాగాలు ఒక్కొక్కటి వరుసగా 1, 2, 3 నెలలుగా కొనసాగుతాయి. వర్చువల్ ఇంట్రడక్షన్ క్లాస్లో యూనివర్శిటీ ఆఫ్ హైదరాబాద్ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ రావు, స్కూల్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ డీన్ () ప్రొఫెసర్ గీతా కె వేముగంటి, సెంటర్ ఫర్ డిస్టెన్స్ అండ్ వర్చువల్ లెర్నింగ్ డైరెక్టర్ ప్రొ. ఎస్. జీలానీ, డిజిటల్ లెర్నింగ్ అండ్ ట్రైనింగ్ రిసోర్సెస్ సెంటర్ అసోసియేట్ డైరెక్టర్ ప్రొఫెసర్ నాగేంద్ర కుమార్ ఎస్, యూ. ఓ . హెచ్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ బి ఆర్ శమన్న, ఫెర్నాండెజ్ ఫౌండేషన్ ఎండీ, ఫెర్నాండెజ్ హాస్పిటల్లో సీనియర్ కన్సల్టెంట్- పీడియాట్రిక్స్ మరియు సోషల్ ఇనిషియేటివ్స్ హెడ్ డాక్టర్ ప్రమోద్ గడ్డం, కోర్స్ కోఆర్డినేటర్-మెంటార్ పూజా షెనాయ్, కోర్సు మెంటర్ సెలెస్టినా కెవిండర్తో పాటు నమోదు చేసుకున్న 16 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కోర్సులో నగరంలోని విద్యార్థులతో పాటు తమిళనాడు, ఢిల్లీ, మహారాష్ట్ర, గుర్గావ్, డెహ్రాడూన్లతో సహా వివిధ ప్రాంతాలకు చెందిన విద్యార్థి సమూహం విభిన్న ప్రాంతాల వైవిధ్యాన్ని, సమగ్రతను ప్రదర్శించనున్నారు. ఈ ప్రారంభోత్సవం సందర్భంగా యూనివర్శిటీ ఆఫ్ హైదరాబాద్ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ రావు మాట్లాడుతూ., జాతీయ విద్యా విధానం, నైపుణ్యాభివృఎద్ధి చొరవగా ఇటువంటి కార్యక్రమాల యొక్క ప్రాముఖ్యతను వివరించారు. అంతేకాకుండా భారతీయ మూలాలైన డౌలాలో ప్రావీణ్యం పొంది, ఈ అనుభవం నుండి తదుపరి కోర్సులో స్కేల్ను పెంచుకోవాలని బ్రాఎండాన్ని కోరారు. అనంతరం స్కూల్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ డీన్, ప్రొఫెసర్. గీత మాట్లాడుతూ.., ఇది చాలా కాలంగా కొనసాగుతుందని, ఇతర సామాజిక సంబంధిత కార్యక్రమాలతో పాటు ఇటువంటి కార్యక్రమాలు చాలా ముఖ్యమైనవి అని తెలిపారు. ప్రొఫెసర్ జీలానీ....కోర్సు యొక్క అకడమిక్ అడ్మినిస్ట్రేషన్ అంశాలను, క్రెడిట్ సిస్టమ్లో భాగంగా శిక్షణ పొందేవారు 6-నెలల వ్యవధి ముగిసే సమయానికి 20 క్రెడిట్లను ఎలా పొందగలరని వివరించారు. ముఖ్యంగా భారతీయ సంస్కృఎతిలో డౌలా విశిష్టత, ప్రస్తుతం..భవిష్యత్ తరాలకు దాని ప్రాధాన్యతను డాక్టర్ ప్రమోద్ విశదీకరించారు.

# తెలంగాణ ఉద్యమ నాయకురాలు రంజనా శ్రీవాత్సవ్ మృతిపట్ల టిజిఓ నేతల సంతాపం



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః తెలంగాణ ఉధ్యమ నాయకురాలు,మలిదశ ఉధ్యమంలో ఎంతో క్రియశీలంగా పనిచేసిన రంజనా శ్రీవాత్సవ్ మృతిపట్ల టి.జి.ఓ. రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాస్‌రావు,టి.జి.ఓ.హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎం.బి. కృష్ణాయాదవ్,సిటీ బ్రాంచ్ అధ్యక్షులు గండూరి వేంకటేశ్వర్లు,కార్యదర్శి నిరంజన్‌రెడ్డి,శీరిషా,నర్సింగ్‌రావు తదితరులు ఆమె నివాసానికివెళ్ళి,రంజనా మృతదేహంమీద పుష్పా గుచ్ఛాలు ఉంచి ఘనంగా సంతాపంను వ్యక్తం చేశారు.

# యువకులకు స్వరాష్ట్రంలోనే ఉద్యోగాలు కేటాయించాలి

## కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరిన బిఆర్ఎస్ నాయకులు మఖ్బూల్ అహ్మద్

జల్ పల్లి, మేజర్ న్యూస్ (జులై 04):తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటినుంచి ప్రభుత్వ భూములను బడా బాబులకు కేటాయిస్తుందని బిఆర్ఎస్ నాయకుడు మఖ్బుల్ అహ్మద్ ఆరోపించారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కార్పొరేట్ కంపెనీలకు టీజిఐ సిసి ద్వారా స్థలాలు కేటాయించి చదువు కున్న యువకులకు స్వరాష్టం లోనే ఉద్యోగ అవకాశాలు కల్పించాగా,కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఏడు నెలలు అవుతున్న యువకులకు ఎలాంటి ఉపాధి కల్పించడం లేదన్నారు,సంగా రెడ్డి జిల్లా పఠాన్ చెరువు మండలం ఐనోల్ గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం లోని ఓ బడా నేత బంధువుకు ఫార్మా కంపెనీకీ స్థలం కేటాయించ్చారని,బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సుల్తాన్ పూర్ లో మెడికల్ డివైస్ పార్క్ కేటాయించగా. తుర్కాపల్లిలో జీనోమ్ వ్యాలి పార్క్, మహేశ్వరంలో ఫార్మాసిటి కీ స్థలాలు కేటాయించి, ఆయా పరిశ్రమల ఏర్పాటుకు స్థలాలు కేటాయించ్చారని కావున ప్రభుత్వం వెంటనే ఫార్మా కంపెనీకీ ఫార్మాసిటి లేదా మెడికల్ హబ్ లాంటి ప్రాంతాలలో స్థలం కేటాయించాలని కోరారు.

# స్టాండింగ్ కమిటీలో 8 అంశాలు, ఒక టేబుల్ ఐటమ్‌కు ఆమోదం

## నగర్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి




హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అధ్యక్షతన గురువారం మూడవ స్టాండింగ్ కమిటీ సమావేశం జరిగింది ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ... కమిటీ సమావేశంలో 8 అంశాలు, ఒక టేబుల్ ఐటమ్ కు సభ్యులు ఆమోదం తెలిపారన్నారు. ఆమోదించిన 8 అంశాల్లో ఎక్కువగా రోడ్లు, జంక్షన్ల అభివృాద్ధి కి సంబంధించి ఆమోదం తెలిపినట్లు వివరించారు. జిహెచ్ఎంసి లో పలువురు ఉన్నతాధికారుల మార్పులు జరిగినందున కొత్తగా వచ్చిన అధికారులకు కార్పొరేటర్లు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో కమిషనర్ ఆమ్రపాలి కాట, స్టాండింగ్ కమిటీ సభ్యులు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్, మహమ్మద్ ఖాదీర్, పొడవు అర్చన, మహమ్మద్ నజీర్ ఉద్దీన్, గౌస్ ఉద్దీన్ మహమ్మద్, మన్నె కవితా రెడ్డి, ఉప్పలపాటి శ్రీకాంత్, ఆవుల రవీందర్ రెడ్డి, చింతల విజయ్ శాంతి, కంది శైలజ, అధికారులు ఈ ఎన్ సి జియా ఉద్దీన్, ప్రాజెక్టు సి ఈ దేవానంద్, సి ఈ కోటేశ్వర రావు, అడిషనల్ కమిషనర్ స్నేహ శబరీష్, శివ కుమార్ నాయుడు, నళిని పద్మావతి, గీతా రాధిక, యాదగిరి రావు, సునంద రాణి, సిసిపి రాజేంద్ర ప్రసాద్ నాయక్, చీఫ్ ఎంటమాలజీ డా. రాంబాబు, చీఫ్ వెటర్నరి డాక్టర్ అబ్దుల్ వకీల్, శానిటేషన్, లేక్స్, ఇంజనీరింగ్ తదితరులు పాల్గొన్నారు.

**స్టాండింగ్ కమిటీలో ఆమోదించిన అంశాలు..** 1. జి ఐ ఎస్ ఆధారిత సర్వే అమలు మరియు ప్రాపర్టీస్, యుటిలిటీ ల మ్యాపింగ్ కోసం ఎం /ఎస్ నియో జియో టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ (ఎల్ 1) ఏజెన్సి కి కేటాయిస్తూ కమిటీ ఆమోదం. అదనపు రెండు సంవత్సరాల అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్, నిర్వహణ ఖర్చు వినియోగ అనుమతి కోసం ప్రభుత్వానికి సిఫార్సు చేయుటకు కమిటీ ఆమోదం. 2. పైప్ లైన్ రోడ్ నుండి కుత్బుల్లాపూర్ మెయిన్ రోడ్ వయా వెన్నెల గడ్డ చెరువు వరకు ప్రతిపాదిత 18 మీటర్లు మరియు 9 మీటర్ల రోడ్డు వెడల్పు, పైప్ లైన్ రోడ్డు నుండి గజానన్ ఎన్ క్లేవ్ వరకు 18 రోడ్డు వెడల్పుకు, వెన్నల గడ్డ చెరువు కట్ట నుండి గోదావరి హోమ్స్, గాయత్రీ నగర్ వరకు ప్రతిపాదిత 12 మీటర్ల రోడ్డు వెడల్పు నకు ప్రభావితమవుతున్న 105 ఆస్తులను ప్రతిపాదించిన మాస్టర్ ప్లాన్ లో ఆర్.డి.పి లను చేరుస్తూ ప్రభుత్వానికి పంపుటకు కమిటీ ఆమోదం. 3. కిషన్బాగ్ జంక్షన్, ఇండియానా హోటల్ నుండి రోడ్ నెం.9, చింతల్ మెట్ మీదుగా పిల్లర్ నెంబర్ 202 వరకు ప్రతిపాదిత 30 మీటర్ల రోడ్డు వెడల్పునకు ప్రభావితమయ్యే 418 ఆస్తుల సేకరణకు, ప్రతిపాదిత మాస్టర్ ప్లాన్ రోడ్డు వెడల్పు 24 మీటర్ల నుండి 30 మీటర్లకు పెంచుటకు ఆమోదం కొరకు ప్రభుత్వానికి సిఫార్సు చేయడానికి కమిటీ ఆమోదం. 4. బార్కాస్ డివిజన్ మజీద్-ఇ-నూర్ ఇస్మాయిల్ నగర్ నుండి బిస్మిల్లా కిరాణా స్టోర్, అహ్మద్ నగర్, బండ్లగూడ వరకు ప్రతిపాదిత 18 మీటర్ల రోడ్డు వెడల్పు నకు ప్రభావితమయ్యే 153 ఆస్తులను మాస్టర్ ప్లాన్లో చేర్చి ఆమోదం కొరకు ప్రభుత్వానికి పంపుటకు కమిటీ ఆమోదం. 5. చాదర్ఘాట్ వద్ద మూసీ నదిపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం కోసం జైలు గార్డెన్ నుండి శ్రీ రేణుకా ఎల్లమ్మ దేవాలయం వరకు ప్రతిపాదిత 12.4 మీటర్లు, 21 మీటర్లు, 36 మీటర్ల రోడ్డు వెడల్పు కోసం ప్రతిపాదిత 21 మీటర్ల వంతెన నిర్మాణంలో ప్రభావితమయ్యే 35 ఆస్తుల సేకరణకు, రోడ్డు వెడల్పు పెంచడానికి మరియు మాస్టర్ ప్లాన్లో అలైన్మెంట్ను మార్చడానికి ఆమోదం కొరకు ప్రభుత్వానికి సిఫార్సు చేయుటకు కమిటీ ఆమోదం. 6. ఉప్పర్పల్లి పివిఆర్ ఎక్స్ప్రెస్ హైవే పిల్లర్ నెంబర్ 178 నుండి సన్రైజ్ కాలనీ ధాని రెసిడెన్సీ, సన్రైజ్ వ్యాలీ వరకు ప్రతిపాదిత 12 మీటర్ల రోడ్డు వెడల్పు కోసం ప్రభావితమయ్యే 67 ఆస్తుల సేకరణకు మాస్టర్ ప్లాన్లో చేర్చి ప్రభుత్వ ఆమోదం కొరకు పంపుటకు కమిటీ ఆమోదం. 7. రివైజ్డ్ సి.ఎస్.ఆర్ ప్రతిపాదనలతో జంతు సంరక్షణ కేంద్రం నిర్మాణ పనులను మెస్సర్స్ రాంకీ ఫౌండేషన్ వారికి సి.ఎస్.ఆర్ కింద సొంత నిధులతో చేపట్టి, /. ఆల్ ఫర్ యానిమల్స్ ఫౌండేషన్ హైదరాబాద్కు ప్రతిపాదించిన కావాల్సిన వైద్య సదుపాయాలను కల్పించి స్వాధీనం చేయుటకు (25) సంవత్సరాల కాలానికి లీజు ఇవ్వడానికి ప్రభుత్వానికి అనుమతి కొరకు సిఫార్సు చేయుటకు కమిటీ ఆమోదం.

8. ఎస్ఆర్ డిపి పథకం కింద మేజర్ రోడ్ డెవలప్మెంట్ అప్గ్రేడేషన్ లో భాగంగా 60 అడుగుల వెడల్పుతో జోహ్రా బీ దర్గా జంక్షన్ అభివృాద్ధి మరియు విస్తరణకు రూ.4.50 కోట్ల ఖర్చు చేసిన మొత్తానికి స్టాండింగ్ కమిటీ ఆమోదం తెలువుతూ, కార్పొరేషన్ () అడ్మినిస్ట్రేటివ్ సాంక్షన్ ర్యాటిఫికేషన్ కు కమిటీ ఆమోదం. **టేబుల్ ఐటమ్...** 2020 ఇండో చైనా యుద్ధంలో అమరుడైన కల్నల్ సంతోష్ బాబు భార్య సంతోషి కి బంజారా హిల్స్ రోడ్ నెంబర్ 14 లోని 711 చదరపు గజాల స్థలాన్ని కేటాయిస్తూ స్టాండింగ్ కమిటీ తీర్మానం.

# రెవెన్యూ శాఖ ప్రతిష్ఠ పెరిగేలా పౌరులకు సమర్థవంతమైన సేవలు అందించాలి

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైదరాబాద్ జిల్లాలోని పౌరులకు సకాలంలో సమర్థవంతంగా రెవెన్యూ సేవలు అందించేందుకు రెవె న్యూ అధికారులు పునరుత్తేజంతో పనిచేసి,రెవెన్యూ శాఖకు మంచి పేరు తీసుకురావాలని హైదరాబాద్ జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన రెవెన్యూ అధికారుల సమావేశంలో ఆయన పాల్గొని,మండలా వారిగా తహసిల్దార్ కార్యాలయాల పనితీరును స్వయంగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలనుంచి వచ్చిన ఆఫ్ లైన్,ఆన్‌లైన్,వాట్సప్ ప్రతి దరఖాస్తులకు ఇన్‌వార్డు చేయాలన్నారు. తహసిల్దార్ కార్యాలయంకు వచ్చిన ప్రతి దరఖాస్తును స్వీకరించిన తేది,పరిష్కారమైన తేదిలు నమోదు చేయాలన్నారు. రిజిస్టర్‌లను సక్రమంగా నిర్వహించాలని, కార్యాలయానికి వచ్చిన దరఖాస్తులకు పరిష్కారం చేసి,సమయానికి ధృవపత్రాలను ప్రజలకు అందించాలని ఆయన సూచించారు. ప్రజావాణి,సి.ఎం.ప్రజావాణి,కళ్యాణ లక్ష్మి,షాదీముబారక్,కుల,ఆదాయ ధృవీకరణ పత్రాల జారీలో ఏలాంటి ఆలసత్వంను ప్రదర్శించవద్దని,కార్యాలయ నిర్వహణను సక్రమంగా ఉండాలని, అధికారులు బాధ్యతతో,నిబద్ధతతో ,పారదర్శకంగా ,సమర్థవంతంగా,వేగవంతంగా పనిచేసి,రెవెన్యూ శాఖకు మంచి పేరును తీసుకురావాలన్నారు. గత నెల జూన్,4వ తేదినుంచి జూలై నెల,4వరకు మీ సేవ కుల,ఆదాయ,నివాస, ఈబిసి,ఓబిసి,ఇతర ధృవ పత్రాలకోసం తహసిల్దార్లకు 14,195 ఆర్జీలు రాగా,వాటిలో 8,111 దరఖాస్తులను పరిష్కరించడం జరిగిందని,ఆలాగే నాయబ్ తహసిల్దార్లకు 19,299 ఆర్జీలు రాగా, 16,665 ఆర్జీలను పరిష్కరించడం జరిగిందన్నారు. 8,697 టైమ్ లిమిట్‌లో ఉన్న ఆర్జీలను త్వరలో పరిష్కరించడం జరుగుతుందని, ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా ఉండేందుకు భూ ముల రక్షణకోసం ల్యాండ్ బ్యాంక్ యాప్‌ను రూపొందిం చాలని తహసిల్దా ర్లను ఆదేశించారు. జిల్లాలో ఏ ప్రాంతంలో ఏక్కడ ఏంత మేరకు ప్రభుత్వ భూమి ఉందనే వివరాలను ల్యాండ బ్యాంక్ రిజిస్టర్లలో నమోదు చేయాలని, ల్యాండ్ బ్యాంక్ రిజిస్టర్‌ను ఏప్పటికప్పుడు ఆప్‌డే ట్ చేయాలని ఆయన సూచించారు. ప్రభుత్వం ఇచ్చిన భవనాలు వినియోగంలో లేకుంటే,ప్రభుత్వం భూముల్లో నిర్మాణ పనులు చేపట్టకపోతే, అట్టి ప్రభుత్వ భూములను,భవనాలను గుర్తించి తన దృష్టికి తీసుకురావాలన్నారు. తహసిల్దార్ కార్యాలయాల నిర్వహణ,సకా లంలో ధృవప త్రాలు అందించేలా చూసేందుకు తహసిల్దార కార్యాల యాలను ప్రతి వారం తనిఖీచేసి,తగిన నివేదికను అందించేందుకు 4గురు డిప్యూటీ కలెక్టర్లను నోడల్ అధికారులుగా నియమించడం జరిగిందన్నారు. సంబంధిత నోడల్ అధికారులు కార్యాలయాలను తనిఖీచేసి, తహసిల్దార్,సిబ్బంది పనితీరు,కార్యాలయ పరిశుభ్రత,నిర్వహణ తదితర అంశాలపై తగిన నివేదికను అందజేస్తారన్నారు. ప్రొటోకాల్ విషయంలో తహసిల్దార్లు సమన్వయంతో పనిచేయాలని,వర్షాకాలంలో ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా ప్రాణ,ఆస్తి నష్టం వాటిల్లకుండా ఉండేందుకు లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. స్థానిక తహసిల్దార్,బల్దియా అధికారులు అట్టి ప్రాంతాలను సందర్శించి, ఏమైనా సమస్యలు ఉంటే ఆప్‌డేట్ చేయాలన్నారు. ప్రతి రోజు మండలాలవారిగా వర్షపాతంను ఆప్‌డేట్ చేయాలని,వర్షాకాలంలో ఏంతమందికి సురక్షిత ప్రాంతాలకు తరలించిన వివరాలు, ఏమైన ససమ్యలు ఉంటే కలెక్టర్ దృష్టికి తీసుకురావాలన్నారు. ఆర్.టి.ఐ.,లోకాయుక్త రిపోర్టులు, పెండింగ్‌లో లేకుండా చూసుకోవాలని, రెవెన్యూ అధికారులు,సమన్వయంతో పనిచేసి హైదరాబాద్ జిల్లాను ఇతర జిల్లాలకు ఆదర్శంగా నిలిచేలా పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కదిరవన్,జిల్లా రెవెన్యూ అధికారి వెంకటాచారి,ఆర్డీవోలు మహిపాల్,దశరథ్ సింగ్,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు,తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.



# అల్లూరి సీతారామరాజు అడుగు జాడలో యువత నడవాలి

## ఎమ్మెల్యే గాంధీ




కూకట్ పల్లి మేజర్ న్యూస్ : అల్లూరి సీతారామరాజు 127 వ జయంతిని పురస్కరించుకుని హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని ఉషముళ్లపూడి కమాన్ వద్ద అల్లూరి సీతారామరాజు విగ్రహానికి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మాజీ ఎమ్మెల్సీ రుద్రరాజు పద్మరాజు , కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ భారత దేశ స్వతంత్ర సంగ్రామంలో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా వీరోచిత పోరాటం చేసిన మహనీయుడు అల్లూరి సీతారామరాజు అని అన్నారు. మన్యం ప్రజలలో విప్ల బీజాలు నాటి ప్రజలను చైతన్య పరిచి స్వతంత్ర సంగ్రామంలో పాల్గొనేలా చైతన్య పరిచిన మహానుభావుడు అల్లూరి అని ఎమ్మెల్యే గాంధీ కొనియాడారు. అదేవిధంగా భారత దేశ స్వాతంత్రము కోసం ప్రాణాలు అర్పించిన మహనీయుడు అని కొనియాడారు. అల్లూరి సీతారామరాజు 22 ఏళ్ల చిన్న వయసుల్లోనే మన్యం ప్రజలను కలుపుకుని బ్రిటీషు పాలనను ఎదిరించిన గొప్ప యోధుడని అన్నారు. సాయుధ పోరాటం ద్వారా మాత్రమే భారతదేశానికి బ్రిటిష్ పాలన నుంచి విముక్తి లబిస్తుందని నమ్మి.. తెల్లదొరల పైకి విల్లు ఎక్కుపెట్టిన ధీరుడు అని అన్నారు. అతి చిన్ని వయసులోనే బ్రిటిషర్లను 2 సంవత్సరాలు కంటిమీద కునుకు లేకుండా చేసి గడగడలాడించిన అల్లూరిని తుపాకులతో కాల్చి చంపుతున్న వందేమాతరం అనే నినాదించిన గొప్ప మహానీయుడు అని అన్నారు. అయన జీవితం ఎంతో మందికి ఆదర్శప్రాయం అని , ఎంతో మందికి స్ఫూర్తిగా నిలిచినా గొప్ప వ్యక్తి అని, ఆయన అడుగు జాడలో యువత నడవాలని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎర్రబెల్లి సతీష్, క్షత్రియ యూత్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



కాప్రా, మేజర్ న్యూస్..అల్లూరి సీతారామరాజు 126వ జయంతి వేడుకల సందర్భంగా మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ పరిధిలోని హౌసింగ్ బోర్డు మెయిన్ రోడ్డులో గల ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, కార్పొరేటర్ జేరిపోతుల ప్రభుదాస్,లు వూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు మహోన్నత వ్యక్తి అని అన్నారు. రెండు సంవత్సరాల పాటు బ్రిటిషన్లకు కంటినిండా నిద్రలేకుండా గడగడలాడించిన వ్యక్తి అల్లూరి అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి , కొత్త రామారావు ,మాజీ కార్పొరేటర్ గుండారవు శ్రీనివాస్ రెడ్డి. నాయకులు మధు వర్మ, డీవీఎస్ఎస్ఎన్ రాజు, జయారామరాజు, రామకృాఎష్ణ, వాసురాజు తదితరులు పాల్గొన్నారు.

# డివిజన్‌లో ఘనంగా కాంగ్రెస్ నాయకుడు ఏకాంత్ గౌడ్ జన్మదిన వేడుకలు



శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు ఏకాంత్ గౌడ్ జన్మదినం సందర్భంగా రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షురాలు విద్య కల్పన ఏకాంత్ గౌడ్ ముఖ్య అతిధిగా డివిజన్ నాయకులు జీతేందర్, ఆధ్వర్యంలో డివిజన్ లో ప్రభుత్వ స్కూల్ లో విద్యార్థులకు భోజనం ఏర్పాటు చేశారు. ..ఈకార్యక్రమంలో డివిజన్ నాయకులు పల్నాటి అశోక్, వినోద్, సంపంగి యాదగిరి, నాగరాజు, మర్ల శ్రీను, బొట్టు శ్రీను ,నాని, షాలిని ,సంధ్య, నాగమణి, ఉపేంద్ర, కళ్యాణి, తదితరులు, నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

# విప్లవజ్యోతి, భారత జాతీయోద్యమానికి స్ఫూర్తి ప్రదాత అల్లూరి

## ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ



మియాపూర్ ,మేజర్ న్యూస్ : భారత దేశ స్వతంత్ర సంగ్రామంలో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా వీరోచిత పోరాటం చేసిన మహనీయుడు అల్లూరి సీతారామరాజు అని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు.గురువారం అల్లూరి సీతరామరాజు 127వ జయంతి వేడుకలు మియాపూర్ డివిజన్ పరిధిలోని జె.పి.ఎన్ నగర్ లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి విప్ గాంధీ ఉప్పలపాటి శ్రీకాంత్,జగదీశ్వర్ గౌడ్ , నార్నె శ్రీనివాసరావు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ



భారత దేశ స్వతంత్ర సంగ్రామంలో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా వీరోచిత పోరాటం చేసిన మహనీయుడు అల్లూరి సీతారామరాజు అని , మన్యం ప్రజలలో విప్ల బీజాలు నాటి ప్రజలను చైతన్య పరిచి స్వతంత్ర సంగ్రామంలో పాల్గొనేలా చైతన్య పరిచిన మహానుభావుడు అల్లూరి అని ప్రభుత్వ విప్ గాంధీ అన్నారు.భారత దేశ స్వాతంత్రము కోసం ప్రాణాలు అర్పించిన మహనీయుడు,చిన్న వయసుల్లోనే మన్యం ప్రజలను కలువుకుని బ్రిటీషు పాలనను ఎదిరించిన గొప్ప యోధుడని అన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు అన్వర్ షరీఫ్, పూర్ణచందర్ రావు, చంద్రిక ప్రసాద్,ఉమ, జంగం మల్లేష్, నర్సింలు గౌడ్, గంగాధర్, రమాదేవి, రంగరాజు, సుధాకర్ రెడ్డి, శ్రీనివాసరావు, దుర్గరాజు,కృష్ణంరాజు, కాట్రగడ్డ సత్యనారాయణ, వర్మ, శివ,బలరామకృాఎష్ణ, రవి,సత్యనారాయణ రాజు,పవన్, సూరి, నాగరాజు, క్షత్రియ యూత్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మంత్రి సీతక్కకు వినతిపత్రం అందజేసిన టి.ఎన్.జి.ఓ.స్ యూనియన్ కేంద్ర సంఘం నేతలు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః రిటైర్ అయిన అంగన్‌వాడి ఉద్యోగులకు వయస్సుతో నిమిత్తం లేకుండా పదోన్నతులు కల్పించేందుకు తగిన చొరవ తీసుకున్నందుకు,అంగన్‌వాడి రిటైర్ అయిన టీచర్లకు రూ.2 లక్షలు,హెల్పర్స్‌కు రూ.1 లక్ష రూపాయల బెనిఫిట్‌ను ప్రకటించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డిగారికి,రాష్ట్ర మహిళా,శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కకు ప్రత్యేకంగా తమ యూనియన్‌ద్వారా ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు టి.ఎన్.జి.ఓ.స్ యూనియన్ కేంద్ర సంఘం రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. ముజీబ్‌హుస్సేనీలు తెలిపారు. ఈమేరకు వారు ప్రత్యేకంగా రాష్ట్ర మంత్రివర్యులు సీతక్కను మర్యాద పూర్వకంగాకల్సి పుష్పగుచ్ఛం అదజేసి ఘనంగా సత్కరించి, కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్‌వాడి ఉద్యోగులకు 45 సంవత్సరాల వయస్సు నిబంధనలను తొలగించి, వయస్సుతో నిమిత్తం లేకుండా తగిన ప్రమోషన్ ప్రక్రియను చేపట్టాలని టి.ఎన్.జి.ఓ.స్.యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.ముజీబ్‌హుస్సేనీ,టి.జి.ఓ.రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాస్‌రావు,టి.ఎన్.జి.ఓ. రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ కస్తూరి వేంకటేశ్వర్లు,ముత్యాల సత్యనారాయణగౌడ్,పర్వతాలు, హరికృష్ణ, నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గడ్డం జ్ఞానేశ్వర్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండూరు గంగాధర్,నిజామాబాద్ అధ్యక్షులు కిషన్,కార్యదర్శి శేఖర్ తదితరులు రాష్ట్ర మంత్రి సీతక్కనుకల్సి వినతిపత్రం అందజేశారు.

# బోనాల వేడుకలు ఘనంగా నిర్వహించాలి

## • సాఫీగా సాగేలా అధికారులు ఏర్పాట్లు జరపాలి

### • సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు ఆదేశం, కట్టమైసమ్మ ఆలయానికి పద్మారావు గౌడ్ వ్యక్తిగత విరాళం అందజేత



సీతాఫలమండి, మేజర్ న్యూస్: జంట నగరాల్లో బోనాలు వేడుకలు ఘనంగా నిర్వహించేలా ప్రభుత్వం ఏర్పాట్లు జరపాలని, అన్ని విభాగాలు సమన్వయంగా ఏర్పాట్లు జరపాలని సికింద్రాబాద్ శాసనసభ్యుడు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ అధికారులను ఆదేశించారు. గురు వారం ఆయన చిలకలగూడాలోని చారిత్రాత్మక కట్టమైసమ్మ దేవాలయాన్ని సందర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు బోనాలు పనులను ప్రారంభించారు. తన వ్యక్తిగత విరాళంగా రూ.7 లక్షలను అందించి, కొత్త రంగులను ఏర్పాటు చేసి పనులను పద్మారావు గౌడ్ లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తమ ప్రభుత్వం హయాంలోనే బోనాలు వేడుకలు ఘనంగా నిర్వహించే ఆనవాయితీని ప్రారంభించామని తెలిపారు. ఆలయాలకు నిధులను అందించే పద్దతిని ప్రవేశపెట్టామని తెలిపారు. కట్ట మైసమ్మ ఆలయాన్ని అభివృద్ధి చేశామని, రూ.40 లక్షలను వినియోగించి ఆలయానికి అదనపు స్థలాన్ని సమకూర్చామని తెలిపారు. నగరంలోనే అత్యధిక నిధులు బోనాలు వేడుకలకు కట్ట మైసమ్మ ఆలయానికి లభించేలా ఏర్పాటు జరిపామని తెలిపారు. ఆలయంలో ఈ నెల 28, 29వ తేదీల్లో జరిగే బోనాలు వేడుకలను ఘనంగా జరుపుకొనేలా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని, రాజకీయాలకు అతీతంగా ఉత్సవాలు జరుపుకోవాలని, భక్తులకు అన్ని సదుపాయాలు సూచించారు. కార్పొరేటర్ సామల హేమ, ఆలయం చైర్మన్ గుంటి కృష్ణ, కార్యనిర్వహణాధికారి మహేందర్, సాయి యాదవ్, దేవేందర్, ఆలయం ట్రస్ట్ బోర్డు సభ్యులు, నేతలు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్: ఎల్.బి.నగర్ నియోజకవర్గ చంపాపేట డివిజన్ పరిధిలోని మాధవ నగర్ కాలనీ లో నూతనంగా నిర్మిస్తున్న సీ.సీ.రోడ్డు పనులను గురువారం ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ మాధవ్ నగర్ కాలనీ,శ్రీనిధి కాలనీ,కర్మన్ ఘాట్ పాతగ్రామంలో నూతన సీ.సీ.రోడ్ల నిర్మాణం కోసం దాదాపు 93 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని,ప్రస్తుతం మాధవ్ నగర్ కాలనీ నందు పనులు మొదలుపెట్టడం జరిగిందని రెండు,మూడు రోజుల్లో మిగతా కాలనీల యందు పనులు ప్రారంభం కావడం జరుగుతుంది అని తెలిపారు.నియోజకవర్గ పరిధిలోని ప్రధాన సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కారం చేయడం జరుగుతుందని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రాజిరెడ్డి,సీనియర్ నాయకులు కృష్ణమాచారి,అంజిరెడ్డి,ఉమమహేశ్వర్,సదానంద్ రెడ్డి,రవిముదిరాజ్,కాలనీ అధ్యక్షులు హనుమంత్ రెడ్డి,బెనర్జీ,సత్తయ్య,శేఖర్ రెడ్డి,వసంత,మల్లేష్ గౌడ్, బొంబాయి, రాజాశేఖర్,మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## కెపిహెచ్‌బి పోలీస్ స్టేషన్‌లో సైబరాబాద్ సిపి ఆకస్మిక తనిఖీలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి కూకట్ పల్లి ఏసీపీ పరిధిలోని కెపిహెచ్బి పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు.స్టేషన్ పరిధిలో నమోదు అయిన కేసులతో పాటు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. ఏమైన ఇబ్బందులు ఉంటే సత్వరమే చర్యలు తీసుకోవా లని సంబంధిత అధికారులకు సీపీ అవినాష్ మహంతి ఆదేశించారు. ఈ తనిఖీలలో బాలానగర్ డిసిపి సురేష్ కుమార్ తో పాటు స్థానిక ఏసిపి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



కాప్రా, మేజర్ న్యూస్..కాప్రా కావు కులాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో పేద పిల్లలకు వుస్తకాలు ,బ్యాగ్స్ పంపిణీ కార్యక్రమం కావు భవన్ లో నిర్వహించారు .ఈ సందర్భంగా పేద పిల్లలకు దాదావు 210 సెట్లు బుక్స్, బ్యాగ్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం నూతన అధ్యక్షుడు జివిఎన్ రావు అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాసరావు, నాయకులు రెడ్డి శ్రీనివాస్ రావు , మాజీ కార్యదర్శి దాసరి ప్రసాద్, నూతనంగా కార్యదర్శి వి నాగు, కోశాధికారి ఉంగరాల నాయుడు , కొల్లా రామారావు, బండి సాయి, రామాంజనేయులు, ప్రసాద్, తాడివాక వెంకటేశ్వరరావు, జయరాంప్రసాద్, కొల్లా రామ్మోహనప్రు, వాసన కిషోర్ , కావు పెద్దలు పాల్గొన్నారు.

గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన విద్యార్థుల కోసం

# ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ అఫ్ ఇండియాలో అనేక కోర్సులు

## ఈఎస్సీఐ డైరెక్టర్ డాక్టర్ జి. రామేశ్వర్ రావు




హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి):ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ అఫ్ ఇండియా స్కూల్ అఫ్ పోస్ట్ గ్రాడ్యుయేట్ స్టడీస్ సంబంధించిన ఒక ప్రత్యేక కౌంటర్ ను ఖైరతాబాద్ లోని విశ్వేశ్వరయ్య ఇనిస్టిట్యూట్ అఫ్ ఇంజనీర్స్ భవనంలో గురువారం తేదీ 4 జులై 2024 న కాలేజ్ డైరెక్టర్ డాక్టర్ జి. రామేశ్వర్ రావు ప్రారంభించారు. గచ్చిబౌలి లోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ అఫ్ ఇండియా లోని స్కూల్ అఫ్ పోస్ట్ గ్రాడ్యుయేట్ స్టడీస్ లో రెండేళ్ల వ్యవధి గల పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ జనరల్ మేనేజ్ మెంట్, పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ ఇన్ ఫ్రా స్ట్రక్చర్ మేనేజ్ మెంట్, పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ ఇండస్ట్రియల్ సేఫ్టీ అండ్ ఎన్విరాన్ మెంట్ మేనేజ్ మెంట్ కోర్సుల్లో 2024-26 కోసం అడ్మిషన్స్ ప్రారంభం అయ్యాయని, ఈ కోర్సుల్లో చేరడానికి కట్టాల్సిన ఫీజ్, వసతులు తదితర వివరాలు తెలుసుకోవడం కోసం ఏకంగా గచ్చిబౌలి లోని కాలేజ్ కి వచ్చేబదులుగా ఖైరతాబాద్ లోని ఇనిస్టిట్యూట్ అఫ్ ఇంజనీర్స్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కాలేజ్ కౌంటర్ లో తెలుసుకోవచ్చని అన్నారు.

పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ జనరల్ మేనేజ్ మెంట్ కోర్సుల్లో మార్కెటింగ్, ఫైనాన్స్, ఆపరేషన్స్, ఐటీ రంగాలకు సంబంధిచిన స్పెషలై జేషన్స్ ఉన్నాయని, పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ ఇన్ ఫ్రా స్ట్రక్చర్ మేనేజ్ మెంట్స్ విభాగంలో సివిల్, ట్రాన్స్ పోర్టేషన్, పవర్, టెలి కమ్యూనికేషన్స్, ఐటీ స్పెషలై జేషన్స్ ఉండగా, పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ ఇండస్ట్రియల్ సేఫ్టీ అండ్ ఎన్విరాన్ మెంట్ మేనేజ్ మెంట్ కోర్సులో సేఫ్టీ మేనేజ్ మెంట్ కు సంబంధించిన చాలా స్పెషలై జేషన్స్ ఉన్నాయని డైరెక్టర్ రామేశ్వర్ రావు తెలిపారు. ఈ కౌంటర్ రెండు నెలలపాటు అందుబాటులో ఉంటుందని, గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన విద్యార్థులు ఈ కోర్సుల్లో చేరడానికి అర్హత ఉంటుందని అన్నారు.

అలాగే, జియోగ్రాఫికల్ ఇన్ఫర్ మేషన్ సిస్టమ్ లో ఆరు వారాల వ్యవధి గల సర్టిఫికేషన్ కోర్సు నిర్వహిస్తున్నామని, ఒక ఏడాది వ్యవధి గల పోస్ట్ గ్రాడ్యుయేట్ సర్టిఫికేషన్ కోర్సులు కూడా సైబర్ సెక్యూరిటీ మరియు ఆర్బిట్రేషన్ కు సంబంధించి ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ లో నిర్వహిస్తున్నట్లు రామేశ్వర్ రావు తెలిపారు. విద్యార్థుల బంగారు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని నిర్వహిస్తున్న ఈ కోర్సుల్లో చేరడానికి విద్యార్థులు ఆసక్తి కనబరచాలని వివరాలను వీలయితే ఈ కౌంటర్ లో గానీ లేదంటే గచ్చిబౌలి లోని కాలేజీ లో కూడా తెలుసుకోవచ్చని ఆయన అన్నారు. కార్యక్రమంలో కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ. జగన్ మోహన్ రెడ్డి, ఫ్యాకల్టీ అలిగ రాజు, కిషన్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలేజ్ బ్రోచర్ విడుదల చేసారు

# జూన్ 24లో సోనాలికా అత్యుత్తమ క్యూ1 పనితీరు

**– క్యూ 1లో అత్యధికంగా 41,465 ట్రాక్టర్ల మొత్తం అమ్మకాలు**



హైదరాబాద్, మేజర్‌న్యూస్: భారతదేశపు నంబర్ 1 ట్రాక్టర్ ఎగుమతి బ్రాండ్ సోనాలికా ట్రాక్టర్స్ దాని శక్తివంతమైన ఇంకా ఇంధన సామర్థ్యం గల ట్రాక్టర్లతో క్వాలిటీ ఇన్ ఇండియాను అందించడానికి కట్టుబడి ఉందని ఆ సంస్థ అంతర్జాతీయ ట్రాక్టర్స్ లిమిటెడ్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ రామన్ మిట్టల్ తెలిపారు.

క్యూ 1 ఎఫ్ వై '25లో కొత్త చారిత్రాత్మక మైలురాయిని సృష్టించినందుకు సంతోషిస్తున్నామన్నారు. కంపెనీ 41,465 ట్రాక్టర్ల యొక్క అత్యుత్తమ క్యూ 1 మొత్తం అమ్మకాలను సాధించిందని, 14.4 శాతం (అంచనా) యొక్క అత్యధిక మార్కెట్ వాటాను సాధించిందన్నారు.అలాగే పరిశ్రమ పనితీరు కంటే 2 రెట్లు వృద్ధిని నమోదు చేసిందన్నారు.

నాణ్యత-కేంద్రీకృత విధానంతో సోనాలిక కంపెనీ దేశీయ మార్కెట్లో 14,062 ట్రాక్టర్ల విక్రయాలతో జూన్లో అత్యుత్తమ పనితీరును సాధించిందన్నారు. ఇందులో 16.6 శాతం అమ్మకాల వృద్ధి, 1.4 పర్సంటైల్ పాయింట్ల మార్కెట్ వాటా లాభం, ఇది అన్ని ట్రాక్టర్ బ్రాండ్లలో అత్యధికం అన్నారు. జూన్'23లో కంపెనీ దేశీయ మార్కెట్లో 12,056 ట్రాక్టర్లను విక్రయించిందని, అగ్రి-టెక్ సొల్యూషన్ల మరింత ఎక్కువ మంది రైతుల కేంద్రంగా కొనసాగుతున్నందున, ప్రైడ్ ఆఫ్ ఇండియా సోనాలికా అధిక వ్యవసాయ ఉత్పత్తి కోసం తన హెవీ డ్యూటీ ట్రాక్టర్లలో అధిక శక్తిని పటిష్టమైన నాణ్యతను పొందేందుకు లెక్కలేనన్ని రైతులకు సౌకర్యాలు కల్పించిందని చెప్పారు.

# గ్రూప్ పోటీ పరీక్ష అభ్యర్థుల సమస్యలు పరిష్కరించాలి

▶▶ టీజీపీఎస్సీ కార్యదర్శికి యువజన,విద్యార్థి సంఘాల బృందం వినతిపత్రం అందజేత

▶▶ యువజన,విద్యార్థి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ సంయుక్త డిమాండ్





హైదరాబాద్ ,మేజర్ న్యూస్ ప్రతినిధి,: గ్రూప్ పోటీ పరీక్ష అభ్యర్థుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నాంపల్లిలోని తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ కార్యాలయం వద్ద కార్యదర్శి నవీన్ నికోలస్ కు యువజన, విద్యార్థి సంఘాల నేతలు గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నేతలు ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్ర, డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి కోటా రమేష్, ఆనగంటి వెంకటేష్,పీవైఎల్ రాష్ట్ర అధ్యక్షుడు కె.ఎస్. ప్రదీప్,ఎస్ ఎఫ్.ఐ రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి మూర్తి, నాగరాజు,ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వుట్ట లక్ష్మణ్,పిడీఎస్యూ రాష్ట్ర అధ్యక్షులు పెద్దింటి రామకృాఎష్ణ, పి. మహేష్,
పీడీఎస్ యూ జాతీయ నేత నాగేశ్వరరావు,
ఏఐడీఎస్ఓ రాష్ట్ర అధ్యక్షుడు మల్లేష్, లు మాట్లాడుతూ తెలంగాణాలో పదేళ్ల కాలంలో గత ప్రభుత్వం ఉద్యోగాలు భర్తీ చేయకపోవడంతో నిరుద్యోగుల సంఖ్య తీవ్ర స్థాయికి పెరిగింది. దీంతో చాలా మంది అభ్యర్థులకు వయస్సు లిమిట్ కూడా దాటి, వాళ్ళ లక్ష్యాన్ని చేరుకోలేకపోయిన వారు ఉన్నారు. ఇదే క్రమంలో కొత్తగా వచ్చిన ప్రభుత్వం ఇచ్చే ఉద్యోగ నోటిఫికేషన్ల పై నిరుద్యోగులకు ఆశలు మరింత పెరిగాయి. ప్రకటించిన నోటిఫికేషన్లకు తక్కువ గడువు ఉంది, అలాగే ఎక్కువ పోస్టులతో నోటిఫికేషన్లు వేయాలని,తాజాగా ప్రకటించిన డీఎస్సీకి గడువు తక్కువగా ఉందని, దీనిని పొడిగించాలని అభ్యర్థులు అందోళన చేస్తున్నారన్నారు. పోస్టులు పెంచి మెగా డీఎస్సీ వేయాలని డిమాండ్ చేస్తున్న వారూ ఉన్నారని. అలాగే గ్రూప్ 1కి 1:100 అవకాశం కల్పించాలన్నారు. దీనికి తోడు మరిన్ని పోస్టులని యాడ్ చేయాలని డిమాండ్ చేశారు. వీటన్నిటిపై ప్రభుత్వం తక్షణమే స్పందించి, నిరుద్యోగుల సమస్యలు పరిగణలోకి తీసుకొని, వారితో చర్చించి సమస్యలు పరిష్కరించాలని విద్యార్థి యువజన సంఘాలుగా కోరుతున్నాం.

డిమాండ్స్..

★ ఉద్యోగ క్యాలెండర్ ను వెంటనే విడుదల చేయాలి,
★డీఎస్సీను కనీసం 45 రోజుల వరకు పొడగించాలి
★ గ్రూప్స్ కు1:50 పై ప్రభుత్వం పునరాలోచించాలి,
★ గురుకుల అభ్యర్థులకు న్యాయం చేయాలి,
★ అన్ని శాఖల ఖాళీలపై ప్రభుత్వం స్పష్టత నివ్వాలి,

## దొడ్డి కొమరయ్య విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేయాలి

★ ఆప్ రాష్ట్ర కన్వీనర్ డా. దిడ్డి సుధాకర్




హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : అమ్ ఆద్మీ పార్టి తెలంగాణా రాష్ట్ర కమిటీ అద్వర్యం లో తెలంగాణా తొలి అమరుడు దొడ్డి కొమరయ్య 78 వ వర్ధంతినీ లిబర్టి చౌరస్తా లోని ఆప్ రాష్ట్ర కార్యాలయం లో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్, బుర్రా రాములు గౌడ్, మహిళా విభాగం అధ్యక్షురాలు హేమ జిల్లోజు, సోషల్ మీడియా భాద్యులు అహసాన్ , సోహల్, కోడంగల్ శ్రీనివాస్, మౌనిక తదితరులు ఆయన చిత్ర పటానికి పూలమాలలను వేసి ఘనం గా నివాళులర్పించారు. అనంతరం డా. దిడ్డి సుధాకర్ మాట్లాడుతూ... ఆనాడు జమీందార్, పటేల్, పట్వారి , దేశముఖ్, దేశ్ పాండే లు ఇష్టా రాజ్యం గా పన్నులు వసూలు చేసే వాళ్ళు అన్నారు. విసునూర్ దేశ్ ముఖ్గా వున్న విసునూరు రామచందర్రెడ్డి ఆయన తల్లి జానమ్మ ఒక జాగీర్దార్. వీరికి చెందిన కడివెండి గడీ మీద 1946 జూలై 4 న దేశముఖ్, రజాకార్లకు వ్యతిరేకంగా గుత్పల సంఘం తీసిన జులూస్ కు 19 సంవత్సరాల వయసున్న దొడ్డి కొమరయ్య ముందుండి నడిపించాడనీ చెప్పారు. ఆనాడు జరిగిన కాల్పులలో తెలంగాణా తొలి అమరుడుగా దొడ్డి కొమరయ్య చరిత్ర కెక్కాడు. ఆటు తరువాత తెలంగాణా ఉద్యమం ఊపు అందుకోవడం, నిజాం కు వ్యతిరేకంగా రేకంగా సాయుధ పోరాటం జరగడం, తెలంగాణా భారత దేశం లో విలీనం అవడం జరిగిందని అన్నారు. మలి వుద్యమం లో తెలంగాణా సాధించుకున్నా, తెలంగాణా తొలి అమరుడికి దక్కాల్సిన గౌరవం దక్కలేదనీ వెల్లడించారు. రైతాంగ సాయుధ పోరాటాన్ని పతాక స్థాయికి తీసుక పోవడానికి అసువులు బాసిన దొడ్డి కొమరయ్య విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# వనస్థలిపురంలో ఘనంగా వంగవీటి మోహన రంగా జయంతి వేడుకలు

▶▶ నివాళులు అర్పించిన కాపు నాయకులు, అభిమానులు ▶▶ బడుగుల ముద్దు బిడ్డ రంగా స్ఫూర్తితో సమాజ హితం కోసం యువత ముందుకు సాగాలి ▶▶ స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు కొలిశెట్టి సంజయ్‌కుమార్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃకాపు యువత ఆధ్వరర్యంలో స్వర్గీయ వంగవీటి మోహన రంగ 77వ జయంతి వేడుకలు వనస్థలిపురంలోని కాపు భవన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ సమాజ హితం కోసం రంగా చేసిన కార్యక్రమాలు నేటి యువతకు ఆదర్శనీయమని కొనియాడారు. కార్యక్రమంలో పాల్గొన్న స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు కొలిశెట్టి సంజయ్‌కుమార్ మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు జాతి ఔన్నత్యం కోసం, జాతి అభివృద్ధి కోసం రంగా చేసిన కార్యక్రమాలు ఆదర్శనీయమన్నారు. అముర జీవి రంగాను నేటియువత ఆదర్శంగా తీసుకొని మంచి సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని సంజయ్ ఆకాంక్షించారు. సమాజంలోని బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికోసం నిరంతరం పరితపించిన బెజవాడ పులి బిడ్డ పేద ప్రజల ముద్దు బిడ్డ రంగా అని కొనియాడారు. ఈ సందర్భంగా కాపు కులానికి, సంఘ సేవా కార్యక్రమాలు నిర్వహించిన పలువురిని నిర్వాహకులు శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాపు సంఘం పెద్దలు లేళ్ల అంజిప్రసాద్, పాలంకి సుబ్బరాయన్, ఐ.ఎస్.కోటేశ్వర్‌రావు, సెక్రటరీ శ్రీనివాస్, స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు కొలిశెట్టి సంజయ్‌కుమార్, కాపు యువ నాయకులు గంగాధర్, జమదగ్ని, వెంకటనారాయణ, సూరిబాబు, అఖిల్, రంగా అభిమానులు పాల్గొన్నారు.



## కార్వాన్ సర్కిల్‌లో 11 ప్రాంతాల్లో రోడ్డు వెడల్పుకు ఇళ్ళ యాజమాన్యాలకు నోటీసులు జారీ-ఏ.సి.పి. టి.హెచ్.విజయశ్రీ



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జీ, మేజర్‌న్యూస్ఃబల్దియా కార్వాన్ సర్కిల్-13 పరిధిలో 11 ప్రాంతాల్లో ఇరుకు రోడ్లను వెడల్పు చేసేందుకుగాను సంబం. దిత యాజమాన్యాలకు తగిన నోటీసులు జారీ చేశామని, రోడ్డు వెడల్పులో ఇళ్ళను,దుకాణాలను కోల్పోయేవారికి ,బల్దియా ద్వారా నిధులు మంజూరు అయిన తర్వాత వారికి తగిన నష్టం పరిహారం డబ్బులను అందిస్తామని కార్వాన్ సర్కిల్-13 ఏ.సి.పి. టి.హెచ్. విజయశ్రీ "మేజర్‌న్యూస్"కు తెలిపారు. రోడ్డు వెడల్పు చేసే ప్రాంతాలకు సంబంధించిన పూర్తి వివరాలను ఏ.సి.పి. "మేజర్‌న్యూస్"కు వివరించారు. ఏస్సార్ పెట్రోల్ పంపునుంచి నానల్‌నగర్ జంక్షన్ వయా ఆంధ్ర ఫ్లోర్ మిల్‌వరకు,కార్వాన్ టప్పాచబుత్ర పోలీస్ స్టేషన్‌నుంచి ఆసిఫ్‌నగర్ ప్రధాన రోడ్డువరకు,టోలిచౌకి చౌరస్తానుంచి సెవెన్ టూంబ్స్ జంక్షన్‌వరకు, హాకీంపేట్ నుంచి బంజారహిల్స్ రోడ్డు నెం.12 వరకు,బంజార దర్వాజా నుంచి ఫతే దర్వాజా వరకు,కార్వాన్ గిర్కాపల్లి చౌరస్తానుంచి పురానాపూల్ చౌరస్తావరకు,టోలిచౌకి చౌరస్తానుంచి జూబ్లీహిల్స్ రోడ్డు నెం.82 వయా సాలార్ బ్రిడ్జి అండ్ పారామౌంట్ హిల్స్ వరకు,బంజార దర్వాజానుంచి నయా ఖిలావరకు,ఇక్స్‌టెన్షన్ ఈఫ్ బ్రిడ్జి ఓవర్ మూసీ రీవర్,టోలిచౌకిలోని నిమ్రా హోటల్‌నుంచి మోతి దర్వాజా వయా ఎం.డి.లైన్స్‌వరకు,లంగర్‌హౌజ్ చౌరస్తానుంచి టిప్పు సుల్తాన్ బ్రిడ్జి వయా అండర్ ద బ్రిడ్జివరకు రోడ్డు వెడల్పు పనులను చేపట్టేందుకు బల్దియా ఉన్నతాధికారులు తగిన నిర్ణయం తీసుకున్నారని ఆమె చెప్పారు. వర్షా కాలం కావడంతో కార్వాన్ బల్దియా సర్కిల్-13 పరిధిలో 25 శిథిలావస్థకు చేరి,ప్రమాదకరంగానున్న 4 భవనాలను ఇప్పటికే కూల్చి వేశామని,మిగతా 21 భవనాల పరిస్థితి గురించి ఇంజినీరింగ్ అధికారుల దృష్టికి తీసుకువచ్చామని,వారినుంచి తగిన నివేదిక అందగానే శిథిలావస్థ భవనాలను కూల్చివేసేందుకు తమ సిబ్బంది అంతా సిద్ధంగా ఉన్నారని ఏ.సి.పి. టి.హెచ్. విజయశ్రీ తెలిపారు. శిథిలావస్థకు చేరిన భవనాలు ఉంటే, సంబంధిత భవనాల యాజమాన్యాలు తమ దృష్టికి తీసుకురావాలని, అలా కాకుండా తమకేమిపట్టనట్లుగా ఉంటే,అనుకోని ప్రమాదం సంభవిస్తే, అందుకు సంబంధిత భవన యాజమానులే తగిన బాధ్యత వహించవల్సి వస్తుందని ఆమె హెచ్చరించారు.

## విద్యార్థులకు గోల్ సెట్టింగ్‌లో శిక్షణ



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబడంగ్‌పేట్ న్యూ మాస్టర్ మైండ్ కళాశాల లో ఇంపాక్ట్ పర్సనాలిటి డెవలప్‌మెంట్ ట్రైనర్, మైండ్ కోచ్ వైదేహినగర్ వనస్థలిపురంలోని లిటిల్ ఫ్లవర్ గ్రామర్ స్కూల్ కరస్పాండెంట్ శశాంక్ పాలోజు కళాశాల విద్యార్థుల కోసం ప్రత్యేకంగా గోల్ సెట్టింగ్ సెషన్ నిర్వహించారు. ఈ సెషన్ విద్యార్థులలో ప్రేరణ కలిగించడానికి పునాది వేసే విధంగా ఏర్పాటు చేయబడింది. సెషన్ ప్రారంభంలో శశాంక్ విద్యార్థులకు గోల్ సెట్టింగ్ యొక్క ప్రాధాన్యతను వివరించారు. విద్యార్థులు తమ జీవితంలో లక్ష్యాలను ఎలా సాధించాలో వాటిని ఎలా స్థిరంగా ముందుకు తీసుకెళ్ళాలో సరైన ప్రణాళికలను ఎలా రూపొందించాలో వివరించారు. సెషన్‌లో పలు ఉదాహరణలు, మోటివేషనల్ కథల ద్వారా విద్యార్థులలో ఆత్మ విశ్వాసం పెంచడానికి ప్రత్యేక శ్రద్ధ వహించారు. ఈ సందర్భంగా శశాంక్ మాట్లాడుతూ ఒక మంచి గోల్ సెట్ చేయడం మాత్రమే కాదు, దానిని సాధించడానికి సరైన ప్రణాళికలను, కృషిని కలిగి ఉండడం కూడా ముఖ్యమన్నారు. మన లక్ష్యాలు ప్రాక్టికల్‌గా, అచీవబుల్‌గా ఉండాలని, వాటిని సాధించడానికి సరైన సమయాన్ని, సాధనాన్ని వినియోగించాలన్నారు. సెషన్ చివరలో విద్యార్థులకు ప్రాక్టికల్ యాక్టివిటీస్‌అందించారు. వీటి ద్వారా విద్యార్థులు తమకు స్వయంగా గోల్ సెట్టింగ్ చేయడం, వాటిని ప్రణాళికా రూపంలో ముందుకు తీసుకెళ్లడం నేర్చుకున్నారు. విద్యార్థులు ఈ సెషన్‌ను ఎంతో ఉపయోగకరంగా ఉందని భావించారు. శశాంక్ ప్రేరణతో తమ భవిష్యత్ లక్ష్యాలను మరింత సులభంగా సెట్ చేయగలుగుతామని చెప్పారు. ఈ సెషన్ విద్యార్థులలో మంచి స్పందనను కలిగిందని, క ళశాల యాజమాన్యం కూడా శశాంక్‌ను ప్రత్యేకంగా అభినందించింది. ఈ రకమైన సదస్సులు మరిన్ని నిర్వహించాలని కోరింది.



కాప్రా,మేజర్ న్యూస్. స్వామి వివేకానంద 122 వ వర్ధంతి సందర్భంగా కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వివేకానంద పార్కులో ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి ధన్ పాల్ రెడ్డి నాయకులు పనగట్ల చక్రపాణి గౌడ్, చల్లా ప్రభాకర్, పంజాల బాబు గౌడ్, తాళ్ల ఆనంద్ గౌడ్, చిత్తుల కిషోర్ గౌడ్, నాధం ,చల్లా వెంకటేష్, వెంకటేశ్వర్లు, గణేష్, దయానంద్,జనార్దన్, నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## సౌజన్య మూర్తి సారిపల్లి



ముషీరాబాద్ మ/రవీంద్ర భారతి మేజర్ న్యూస్ :జానపద కళాకారుల జీవితాల్లో వెలుగులు నింపుతున్న సారిపల్లి కొండల్ రావు అని రిటైర్డ్ ఐఏఎస్ కేవీ రమణా చారి అన్నారు.కొండ ల రావు సంప్రదాయాన్ని కాపాడుతున్నారని కేవీ పేర్కొన్నారు.సారిపల్లి 83వ వుట్టిన రోజును రవీంద్ర భారతిలో నిర్వహించారు.సాహితీవేత్త ఓలేటి పార్వతీశం మాట్లాడుతూ కళాకారుల జీవితాలను ఫలవంతం చేస్తున్నాడనిసమాజ హితాన్నికోరుతున్నసారిపల్లి గొప్ప వ్యక్తి అ ని పేర్కొన్నారు.ప్రజలతో కీర్తింపబడుతున్న మానవీయ మూర్తి సారిపసల్లి అని మామిడి హరి క్రిష్ణ పెర్కొన్నారు.ప్రభావితం చేసే వ్యక్తి కొండల్ రావు అని అన్నారు.మానవత్వాన్ని ఆచరించి చూపిన వ్యక్తి సారిపల్లి అని మామిడి అన్నారు.మండలి బుద్ధ ప్రసాద్ ఎమ్మెల్యే పాల్గొన్నారు.సారిపల్లి కారణ జన్ముడని అన్నారు.పారిశ్రామిక వేత్త గా ఏదిగిన మహనీయుడు కల్చర్ వికాసానికి చేస్తున్న సేవలను మండలి కొనియాడారు..జానపద కళాకారుల ప్రదర్శనలు అల్లరించాయి.సారిపల్లిని తులాభారం చేశారు.యువకళా వాహిని ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది.పలు కల్చరల్ సంస్థలు సారిపల్లిని సత్కరించాయి.



వంగవీటి మోహన రంగా 77 వ జయంతి సందర్భంగా కెపిహెచ్బి టెంపుల్ బస్ స్టాప్ లో ఉన్న విగ్రహం వద్ద నిర్వహించిన జన్మదిన వేడుకల్లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు హాజరై వంగవీటి మోహనరంగా విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కెపిహెచ్బి కంటెస్టెడ్ కార్పొరేటర్ ప్రీతం రెడ్డి, కావు సంఘం నాయకులు గంధం రాజు, గోపి తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్లలో రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూలై 4) ః రాహుల్‌గాంధీ హిందువులకు మనోభావాలు దెబ్బతీసే విధంగా మాట్లాడినందుకు క్షమాపణ చెప్పాలని మండల బీజేపీ ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంత్‌రెడ్డి అన్నారు. గురువారం రాహుల్‌గాంధీకి వ్యతిరేకంగా నినాదాలు చేసి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. కాంగ్రెస్ పార్టీ వైఖరి ఎప్పుడు హిందువులకు వ్యతిరేకంగానే ఉంటుందన్నారు. భారతదేశ సంస్కృతిని ప్రతిసారి హేళన చేస్తూ మాట్లాడడం కాంగ్రెస్‌కే చెల్లుతుందన్నారు. 99సీట్లు వచ్చినంత మాత్రన హిందువులపై వ్యతిరేకంగా మాట్లాడడం సిగ్గుచేటాన్నారు. హిందువులను హేళన చేసిన వాళ్లు దేశ గడ్డపై గెలిచిన దఖాలు లేవన్నారు.

## తెలంగాణ సాయుధ పోరాట వీరుడు దొడ్డి కొమురయ్య

★ కురుమ సంఘం అధ్యక్షులు ఎగ్గడి సత్తయ్య



కందుకూరు, మేజర్‌న్యూస్( జూలై 4):తెలంగాణ సాయుధపోరాట వీరుడు తొలి అమరడు కురుమ కులంలో గొప్పపోరాట యోధుడని మండల కురుమ సంఘం అధ్యక్షులు ఎగ్గిడి సత్తయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన డొడ్డి కొమురయ్య 78 వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్ళర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ.... భారతదేశం స్వాతంత్ర్య పోరాటం నడుస్తున్న సమయంలో,హైదరాబాద్ సంస్థానాధీశుడు ఏడవ నిజాం నవాబు ఉస్మాన్ ఆలీ ఖాన్ నుంచి కోసం సంస్థాన ప్రజలు వీరోచిత పోరాటం చేశారు.తెలంగాణ విమోచనోద్యమం పేరు వినగానే తెలంగాణ సాయుధ పోరాట వీరుడు,తొలి అమరుడు దొడ్డి కొమురయ్యకురుమ గుర్తుకు వస్తారని అన్నారు.ఆయన అడుగు జాడలలో నడవడానికి ప్రతి కురుమ కులస్తులు ముందుకు సాగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎగ్గిడి ఐలయ్య, బండ అంజనేయులు, ఎంపీటీసీలు బక్క మల్లేష్,అచ్చున పద్మపాండు, మాజీ సర్పంచ్ గౌర ప్రభాకర్, మాజీ ఉపసర్పంచ్ ఎకుల జీవిత మహేందర్, చైతన్య సమితి జిల్లా కార్యదర్శి ఎగ్గిడి జగదీష్, దొడ్డే నర్సింహ, బండ నర్సింహ, మోటే జంగయ్య, బద్క ఐలయ్య, గొరికెల బీరప్ప, దొడ్డె కృష్ణ, మోటే రమేష్, బద్క జంగయ్య, బండ రాజు, నరేష్ , పాముల రవి, ఐలయ్య కురుమ, లింగం, శ్రీను,కురుమ సంఘం సభ్యులు, ఎంపీఆర్‌పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కంద నర్సింహ, మాజీ ఎంపీటీసీ కె.జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డి కొమురయ్యను ఆదర్శంగా తీసుకోవాలి

– బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంత్‌రెడ్డి



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూలై 4) ః తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్యను ఆదర్శంగా తీసుకోవాలని బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంత్‌రెడ్డి అన్నారు. దొండి కొమురయ్య 78వ వర్ధంతిని పురస్కరించుకుని గురువారం చేవెళ్ల మండల కేంద్రంలోని దొడ్డి కొమురయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ....నిజాం నిరంకుశ పాలనకు ఎదురొడ్డిన తొలి అమరవీరుడు దొడ్డి కొమురయ్య అని, వెట్టి చాకిరికి వ్యతిరేకంగా, విముక్తి కోసం దోపిడి పాలన అంతం కోసం, తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని తెలిపారు. భూమి కోసం, భుక్తి కోసం తెలంగాణ పీడిత బడుగు బలహీన వర్గాల నిజాం ప్రభుత్వంపై పోరాటం చేసినటువంటి దొడ్డి కొమురయ్యను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకుని ఆయన ఆశయ సాధన కోసం కలిసికట్టుగా పనిచేయాలన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వెంకట్‌రాంరెడ్డి, మాజీసర్పంచ్ సామ మాణిక్యరెడ్డి, నాయకులు వైభావ్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## దొడ్డి కొమురయ్య జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలి

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూలై 4) ః తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని, ఆయన జీవితాన్ని ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే కాలె యాదయ్య తెలిపారు. దొడ్డి కొమురయ్య 78వ వర్ధంతి సందర్భంగా గురువారం చేవెళ్లలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... తెలంగాణ సాయుధ పోరాట ఉద్యమ స్ఫూర్తిదాత దొడ్డి కొమురయ్య అని, ఆయన స్ఫూర్తిని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. భూమికోసం, భుక్తికోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన యోధుడని కొనియాడారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని తెలిపారు. తెలంగాణ మలిదశ ఉద్యమానికి స్ఫూర్తి అని తెలిపారు. ఈకార్యక్రమంలో సహకార సంఘం చైర్మెన్ దేవర వెంకట్‌రెడ్డి, వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్, కుర్మ సంఘం మండల అధ్యక్షులు వెంకటేశ్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షులు ప్రభాకర్, టీపీసీసీ సంయుక్త కార్యదర్శి బి.శ్రీనివాస్‌గౌడ్, నాయకులు టేకులపల్లి శ్రీనివాస్, శంకర్, ఎర్ర మల్లేష్, పాండు, పెంటయ్యగౌడప్రభులింగం తదితరులు ఉన్నారు.

## హైదరాబాద్ సైలింగ్‌ను ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆస్వాదించిన హైదరాబాదీలు




ఆల్వాల్, మేజర్ న్యూస్ : ఈ వర్షాకాలంలో ఈదురు గాలులు, ఉరుములు, మెరువులతో కూడిన మేఘాలు మొత్తానికి ఈ రోజు ప్రారంబాన్ని సూచించాయి. చల్లటి వర్షం, చల్లని గాలి ఇలా ఆహ్లాధాకరమైన వాతావరణంలో హైదరాబాద్ సైలింగ్వీక్ రెండవ రోజు ఆనందోత్సవాలా మధ్య ముగిసింది. నావికులకు ప్రకృతి వాతావరణం సహకరించనావుడు ప్రయానించేదాం చాలా కష్టంగా ఉంటుంది, విసుగును కల్గిస్తుంది. అంతమాత్రాన నావికులు వారి ఒరేనాలికలను ప్రక్కనపెట్టే అవసరం ఎంతమాత్రం లేదు. మొత్తంగా ఇది నావికులందరికి కష్టమైన రోజన్ని చెప్పవచ్చు. బుధవారం హుస్సేన్సాగారు లో 14-నుండి 18 నాట్లనుండి 21 నాట్లవరకు బలమైన గాలులు విచినప్పటికి నావికులు తమ అనుభవాన్ని అంతా క్రోడికరించి అన్ని ప్రతికులతలను అడిగామించి ముందుకు సాగారు. అలలను, సముద్ర గర్భన్ని సులభంగా గుర్తించవచ్చు. రెండవ రోజు సైలింగ్ వీక్ లో భాగంగా పహాలితాలు. ఐ. ఎల్. సి. ఏ.,7 లో మోహిత్ సైని, ఏ. వై. యే. మోహిత్ సైని,.2 లో ఐ ఎల్. సి. ఏ.,6లో( ఓపెన్ రితికా డాంగి, ఐ. ఎన్. డబ్ల్యూ. టి . సి.) ముంబై, బైక్రమ్ మహాపాత్ర ఈ. ఎమ్. ఈ. ఎస్. ఏ., రితికా డాంగి, ఐ ఎన్. డబ్ల్యూ టి. సి. ముంబై,3 లో, ఐ. ఎల్. సి. ఏ.,6(మహిళలు )రితికా డాంగి, ఐ ఎన్. డబ్ల్యూ. టి. సి., ముంబై లావేటి ధరణి, టి. ఎస్. ఏ. రితికా డాంగి, ఐ. ఎన్. డబ్ల్యూ. టి. సి., ముంబై. 4. 470 (మిశ్రమం) శ్రద్ధ శర్మ ఆర్. కె శర్మ, ఐ. ఎన్. డబ్ల్యూ. సి., ముంబై షేద్దా శ్రమా, ఆర్. కె. శర్మ ఐ. ఎన్. డబ్ల్యూ. టి. సి. ముంబై. 5. ఐ. ఎల్. సి. ఏ.,4 (భాలురు )అంకిత్ సింగ్, సిసోడియా, ఎన్. ఎస్. ఎస్. అక్షిత్ కుమార్ దోహరే ఎన్ ఎస్ ఎస్.6. ఐ. ఎల్. సి. ఏ 4 (అమ్మాయిలు ) సోమయా సింగ్ పటేల్ ఏంస్. ఎస్. సోమయా సింగ్ పటేల్ ఎన్ ఎస్. ఎస్. షగున్ ఝా ఎన్ ఎస్ ఎస్. లు విజయం సాధించారు.

# సేవాతత్పరులపై అసత్య ఆరోపణలు హేయమైన చర్య

- బ్లాక్ మెయిల్ చేష్టలు మంచి పద్ధతి కాదు
- విద్యా రంగంలో లక్ష్య స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్‌కు మంచి గుడ్ విల్
- అసత్య ప్రచారాలపై చట్ట పరంగా చర్యలు తీసుకుంటాం



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃవిద్యా రంగంలో 30 సంవత్సరాల సుదీర్ఘ అనుభవం ఉండి సేవా తత్పరతతో విద్యా శాఖ నిబంధనలకు అనుగుణంగా అన్ని అనుమతులు పొంది సామాన్య, మధ్య తరగతి తల్లిదండ్రుల పిల్లలకు నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన లక్ష్య స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్‌పై కొంత మంది తప్పుడు ప్రచారాలు చేయడం హేయమైన చర్య అని పాఠశాల చైర్మన్ సోమవరపు కార్తీక్ అన్నారు. విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు ఉండే విధంగా విశాలమైన తరగతులు, అనుభవజ్ఞులైన ఆధ్యాపకులచే , విశాలమైన ఆటస్థలంతో పాఠశాలను ఏర్పాటు చేసి విద్యార్థుల తల్లిదండ్రుల అభిమానాన్ని చూరగొంటు స్థాపించిన అనతి కాలంలోనే 5వందలకు పైగా విద్యార్థులతో నడుస్తున్న పాఠశాలను ప్రతిష్టను దెబ్బతీయాలనే అక్కసుతో కొంత మంది తమ పాఠశాలపై వివిధ సామాజిక మాధ్యమాల ద్వారా అసత్య ప్రచారం చేస్తున్నారని, పాఠశాల వద్దకు చేరుకొని డబ్బులను ఆశించి పాఠశాలపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఆయన వాపోయారు. గురువారం పాఠశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాఠశాల చైర్మన్ సోమవరపు కార్తీక్, డైరెక్టర్ వెంకటేశ్వర్‌రావు, ప్రిన్సిపాల్ దుర్గలు మాట్లాడుతూ బ్లాక్ మెయిల్ చేష్టలకు పాల్పడుతున్నటువంటి వైనం ఈ సమాజంలో మంచి పద్ధతి కాదని, యు ట్యాబ్ ఛానల్ పేరుతో ఇలాంటి దిగజారుడు తనానకి పాల్పడడం పట్ల వారు అసహనం వ్యక్తం చేశారు. ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేశామని అలాంటి వారిపై చట్టపరమైన చర్యలకు ముందుకు సాగుతున్నామని వారు వివరించారు.

## గంజాయిని అమ్ముతున్న 8మంది ఘరానా నిందితులను అరెస్టు చేసిన టాస్క్‌ఫోర్స్-హెచ్ఎన్ఈడబ్ల్యు పోలీసులు

సిటీబ్యూరో,మేజర్న్యూస్ః ఒరిస్సానుంచి అక్రమంగా నగరానికి గంజాయిని తక్కువ ధరకే కొనుగోలుచేసి,అధిక ధరకు తమకు తెలిసిన వారికి రహస్యంగా అమ్ముతున్న ఏనిమిది మంది ఘరానా గంజాయి విక్రేతల ముఠాను నగర పోలీసులు,టాస్క్‌ఫోర్స్ పోలీసులు,హెచ్.ఎన్. ఈ.డబ్ల్యు.,ఆసిఫ్‌నగర్, హబీబ్‌నగర్,కంచన్‌బాగ్ పోలసులుకల్సి పట్టుకుని అరెస్టు చేశారు. ఈమేరకు గురువారం బషీర్‌బాగ్‌లోని పాత కమీషనరేట్ కార్యాలయంలో టాస్క్‌ఫోర్స్ డి.సి.పి. వై.వి.ఎస్. సుధీంద్ర ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గంజాయి విక్రేతలకు సంబంధించి పూర్తి వివరాలను వెల్లడించారు. ఈ ఏనిమిది మంది గంజాయి విక్రేతల నుంచి సుమారు రూ.61లక్షల వాటిని స్వాధీనం చేసుకోవడం జరిగిందని,ఇందులో 155 కిలోల గంజాయి,ఓ స్కార్పియో కారు,ఓ ప్యాసింజర్ ఆటో,9సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకోవడం జరిగిందని డి.సి.పి. తెలిపారు. అరెస్టు అయిన వారిలో ఒడిస్సాలోని మల్కాన్‌గిరికి చెందిన ఇంటర్ స్టేట్ గంజాయి సరఫరాదారుడు మంజీద్ ధాలీ అలియాస్ జిత్తు,అసోసియేట్ ఆఫ్ ఇంటర్ స్టేట్ గంజాయి సప్లయర్ అనిల్ ధనాజీ ఘంటే,సుశాంత్ మిస్‌ట్రీ,సుమంత్ మండల్,సంగారెడ్డికి చెందిన చిన్న రాథోడ్ గోవింద్ గంజాయిని రవాణా చేసేవాడని, మంగ ళ్‌హాట్ పోలీస్ స్టేషన్ పరిధిలో రౌడీషీటర్ అయిన ఎస్.లఖన్ సింగ్ అలియాస్ గోరు నగరంలో గంజాయిని సరఫరా చేసేవాడని,ఆసిఫ్‌నగర్‌కు చెందిన మరో గంజాయి సరఫరాదారుడు జి. దేవ్‌రాజ్ సింగ్ అలియాస్ కాలులుకల్సి గంజాయిని నగరంలో విచ్చలవిడిగా రహస్యంగా అమ్మేవారని తమ పోలీసులకు లభించిన విశ్వాసనీయమైన సమాచారం మేరకు వారందరిని పట్టుకుని అరెస్టుచేసి,వారినుంచి 61లక్షల విలువైన గంజాయితోపాటు ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు డి.సి.పి. తెలిపారు. ఈ దాడి కేసులో హెచ్-ఎన్ఈడబ్ల్యు తరపున ఇన్‌స్పెక్టర్లు కె. శ్రీనివాస్, జి.ఎస్. డానియల్, ఎస్.ఐ. సి. వెంకటరాములు,సిబ్బందితోపాటు కంచన్‌బాగ్ ఇన్‌స్పెక్టర్ జి. శేఖర్‌రెడ్డి,హబీబ్‌నగర్ ఇన్‌స్పెక్టర్ టి. రాంబాబు, ఆసిఫ్‌నగర్ ఇన్‌స్పెక్టర్ జి. వేంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## భారత స్వాతంత్ర్య పోరాటంలో అల్లూరి సీతారామరాజు మరువలేనిది : వడ్డేపల్లి రాజేశ్వరరావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 127'వ జయంతి సందర్భంగా కూకట్ పల్లి ఉషా ముల్లవూడి హాస్పిటల్ సర్కిల్ చౌరస్తాలో అల్లూరి సీతారామరాజు విగ్రహం వద్ద నిర్వహించిన జన్మదిన వేడుకల్లో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని విగ్రహానికి వూలమాలవేసి ఘనంగా నివాళులర్పి ంచారు. అనంతరం వారు మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య చరిత్రలో అల్లూరి సీతారామరాజు ఒక మహోజ్వల శక్తి అని అన్నారు. వారు జరిపిన సాయుధ పోరాటం స్వాతంత్ర్య ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యాయం. సాయుధ పోరాటం ద్వారానే స్వతంత్రం వస్తుందని నమ్మి, దాని కొరకే తన ప్రాణాలర్పించిన యోధుడు అని కొనియాడారు. కేవలం 27 ఏళ్ళ వయసులోనే నిరక్షరాస్యులు, నిరుపేదలు కోసం అయిన అనుచరులతో కలిసి దేశం కోసం ధర్మం కోసం బ్రిటీషు సామ్రాజ్యమనే ఢీకొన్నా మహా శక్తివంతుడు అయిన అని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సీతారామరాజు, షేక్ షాజహాన్, కెపిహెచ్బి డివిజన్ కంటెస్టెంట్ కార్పొరేటర్ ప్రీతం రెడ్డి, కమిటీ సభ్యులు, బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రిపై మౌలాలి వాసుల ఆగ్రహం

- సీసీ రోడ్డు కోసం రోడ్డు తవ్వారు... పనులు మరిచారు...
- మాజీ ఎమ్మెల్యే మైనంపల్లిని ఆశ్రయించిన మౌలాలి ఆర్టీసీ కాలనీవాసులు
- వెంటనే స్పందించి సంబంధిత అధికారులను కాంట్రాక్టర్లను మందలించిన మాజీ ఎమ్మెల్యే
- బిల్లులు రాకుంటే తన సొంత నగదు అయిన ఇస్తానని హామీ ఇచ్చిన మాజీ ఎమ్మెల్యే
- మాజీ ఎమ్మెల్యే మాటతో పనులు ప్రారంభించిన కాంట్రాక్టర్
- మాజీ ఎమ్మెల్యే చేయిస్తున్న పనిని పరిశీలించడానికి వచ్చిన ప్రస్తుత ఎమ్మెల్యే .. మర్రి
- స్థానికుల ఆగ్రహంతో వెనుదిరిగిన ఎమ్మెల్యే మర్రి...



మల్కాజిగిరి: మల్కాజిగిరి నియోజకవర్గం మౌలాలి డివిజన్ ఆర్టీసీ కాలనీలో టిఆర్ఎస్ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి స్థానికుల నుండి ఆగ్రహం ఎదురైంది. కాలనీవాసులు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పై ఘాటుగా విమర్శలు చేశారు. సీసీ రోడ్డు పనులను పరిశీలించే అర్హత ఎమ్మెల్యేకు లేదంటూ మండిపడ్డారు. వివరాల్లోకి వెళితే ... మౌలాలి డివిజన్ ఆర్టీసీ కాలనీలో గత మూడు నాలుగు నెలల క్రితం సీసీ రోడ్డు రోడ్డును తవ్వారు కానీ పనులు చేయకుండా నిర్లక్ష్యంగా వదిలివేయడంతో స్థానికులు వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. సంబంధిత అధికారులను పలుమార్లు అడిగినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు స్థానికులు ఆయన నివాసంలో సోమవారం కలిసి తమ గోడును వెల్లడించారు. స్థానికుల ఫిర్యాదు మేరకు స్పందించిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సంబంధిత అధికారులతో పాటు కాంట్రాక్టర్లను కూడా గట్టిగా మందలించారు. బిల్లుల విషయంలో కాంట్రాక్టర్లు ఇబ్బందులకు గురికావాల్సిన అవసరం లేదని అవసరమైతే తన సొంత నగదు ఇవ్వడానికి కూడా సిద్ధమేనని హామీ ఇచ్చారు. వెంటనే పనులను చేపట్టి స్థానికుల ఇబ్బందులను తొలగించాలని సంబంధిత అధికారులకు కాంట్రాక్టర్లకు తెలిపారు. **మాజీ ఎమ్మెల్యే మాటతో ప్రారంభమైన పనులు .,,** మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు మాటతో ఆర్టీసీ కాలనీలో సిసి రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ విషయం తెలుసుకున్న ప్రస్తుత బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పనులను పర్యవేక్షించేందుకు అక్కడికి వచ్చారు. వెంటనే ఆగ్రహావేశాలకు లోనైన స్థానికులు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని నిలదీశారు. ఈ పనులను పర్యవేక్షించే అర్హత మీకు లేదని పనుల్లో నిర్లక్ష్యం ఉన్నప్పుడు స్పందించని మీరు ఇప్పుడు ఎందుకు వచ్చారు అంటూ గట్టిగా నిలదీశారు. అక్కడ కొంతవరకు ఘర్షణ వాతావరణం కూడా చోటుచేసుకుంది. వెంటనే అక్కడి నుండి ఎమ్మెల్యే వెనుతిరిగాడు.

## బీజేఎంసీ 18 వ వార్డులో ప్రజల సమస్యల పరిష్కారానికి చర్యలు : కార్పొరేటర్ ప్రతినిధి గోకరి సురేష్‌గౌడ్

గండిపేట్, మేజర్‌న్యూస్ (జులై 04) : ప్రజల సమస్యల పరిష్కారానికి చొరవతో పని చేస్తున్నట్లు బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ కార్పొరేటర్ ప్రతినిధి గోకరి సురేష్‌గౌడ్ అన్నారు. గురువారం కార్పోరేషన్ పరిధిలోని ఓంనగర్ కాలనీలో ఎస్ఎం లైన్ వాళ్లకు మంచినీటి సమస్యను దృష్టిలో పెట్టుకొని నూతన వాల్స్‌ను ఆయన వేయించారు. ఈ సందర ్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల తాగునీటి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని నూతన వాల్స్ వేయించామన్నారు. ఎవరికి ఎలాంటి సమస్య వచ్చిన తన దృష్టికి తీసుకురావాలని సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు వివరించారు. మంచినీరు, రోడ్లు, వీధిదీపాలు, డ్రైనేజీ, పారిశుద్ధ్యం విషయంలో తగ్గకుండా పని చేస్తున్నామన్నారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండటమే తమ ప్రధాన లక్ష్యమని వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు తదితరులు పాల్గొన్నారు.